

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 145 | ఆదివారం 31 - 05 -2026 | పేజీలు : 12 | No: KNL/3-77(D)/2026-2028 | వెల-3


**గిల్ సూపర్ సెంచరీ... ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన గుజరాత్...**




## మేనల్లుడిపై దాడి...

### బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం




- టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సోనార్‌పూర్‌లో దాడి
- దాడికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్న మమత బెనర్జీ
- పాలకులు హంతకులుగా మారారని తీవ్ర వ్యాఖ్య
- ఈ దాడిని ఖండించిన కాంగ్రెస్, ఎస్పీ అధినేతలు
- పోలీస్ భద్రత లేకపోవడంపై విపక్షాల విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తీవ్ర

# అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ పై సీఎం చంద్రబాబు ఫోకస్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

భవిష్యత్ ప్రణాళికలపై చర్చ.. మొత్తం 18 ప్రతిపాదనలకు ఆమోదం

హైకోర్టు భవనాల వద్ద రూ.547 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన

అమరావతికి సొంత అగ్నిమాపక విభాగం, బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

9 జిల్లాలను కలుపుతూ అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ప్రణాళిక



అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో 18 కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాజధానిలో పటిష్టమైన అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ ఉండాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా, హైకోర్టు భవనాలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.547.07 కోట్లు కేటాయించడానికి అథారిటీ ఆమోదం తెలిపింది. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పీపీపీ పద్ధతిలో జెయింట్ అబ్జర్వేషన్ వీల్ నిర్మాణానికి,

## జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం...



- సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నిక
- ప్రమాణ స్వీకారం ఖరారు చేసిన వాస్తు నిపుణుడు గురూజీ ఆరాధ్య
- జూన్ 3 సాయంత్రం 5:15 గంటలకు వృశ్చిక లగ్నంలో కార్యక్రమం

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు: రాహుల్ గాంధీ

- సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం
- పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం
- సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన
- విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం



దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది.



# చెరువు మధ్యలో కట్ట నిర్మించి..

## రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా

- హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం
- చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా
- రెండు నెలల నోటీసు తర్వాత రంగంలోకి దిగిన అధికారులు
- చెరువు సరిహద్దులకు కంచె వేసి పరిరక్షణ చర్యలు ప్రారంభం

హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని పుప్పాలగూడ, నార్సింగి సమీపంలో ఉన్న ముష్కిన్ చెరువును

## ట్రంప్‌కు మెడికల్ టెస్టులు..

ట్రంప్ పూర్తి ఫిట్‌గా ఉన్నారని వైద్య నివేదిక

శారీరకంగా, మానసికంగా ఆయన పనితీరు అద్భుతంగా ఉందని వెల్లడి

గత ఏడాదితో పోలిస్తే 6 కిలోల బరువు పెరిగినట్టు గుర్తింపు

మేధో సామర్థ్య పరీక్షలో ట్రంప్‌కు 30కి 30 మార్కులు

మధ్యంతర ఎన్నికల ముందు ట్రంప్ ఆరోగ్య నివేదికకు ప్రాధాన్యం



## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్



నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్ తయారీ ఉత్పత్తి, వ్యయం తదితర వివరాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్

కాకినాడ జిందాల్ ప్లాంట్ పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం

# బాల్క సుమన్ అరెస్టు



ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలంటూ చేసిన వ్యాఖ్యల కేసులో అదుపులోకి

నాంపల్లి పోలీసుస్టేషన్ వద్దకు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు

స్టేషన్ ద్వారానికి తాళం వేసిన పోలీసులు

రాత్రి సమయంలో న్యాయమూర్తి నివాసానికి సుమన్‌ను తీసుకెళ్లిన పోలీసులు

14 రోజుల రిమాండ్‌కు జడ్జి ఆదేశం

## మైనింగ్ స్కామ్ విచారణకు ప్రత్యేక బృందం




సీఐడీలో మెరికల్లాంటి అధికారుల ఎంపికకు కసరత్తు విచారణ చేపట్టాలని ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాలు

# అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ పై సీఎం చంద్రబాబు ఫోకస్

భవన నిర్మాణ వివాదాల సత్వర పరిష్కారానికి ప్రత్యేక బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాటు, అమరావతిలో సమర్థవంతమైన అగ్నిమాపక నియంత్రణ కోసం సీఆర్డీఏకు సొంత ఫైర్ వింగ్ ఏర్పాటు చేసుకునేందుకు అంగీకరించారుఏలూరు నుంచి ప్రకాశం వరకు 9 జిల్లాలకు విస్తరించే అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కూడా అంగీకారం తెలిపారు. రాజధానిలోని అన్ని భవనాలకు సెంట్రల్ కూలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రతి టౌన్‌షిప్‌లో ఆర్థిక కార్యకలాపాలు ఉండేలా చూడాలని సీఎం సూచించారు. వీటితో పాటు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, ఎల్పీఎస్‌లేఅవుట్లలో ఏటీఎంల ఏర్పాటు, 495 మంది రైతులకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు వంటి పలు అంశాలను అథారిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, సీఎస్ జి. సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కోటి మంది లక్ష్యంగా 'యోగాంధ్రఏ2026'.. జూన్ 21న కృష్ణా నదిపై సీఎం యోగా**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో 'యోగాంధ్రఏ2026' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 21న జరిగే ఈ వేడుకను విజయవంతం చేసేందుకు కోటి మంది ప్రజలను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ కార్యక్రమ నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 21న రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి యోగా ఈవెంట్ నిర్వహించనున్నారు. కృష్ణా నదిపై కొత్తగా నిర్మించిన వంతెనపై జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొంటారు. అదే రోజున అన్ని జిల్లా కేంద్రాల్లో వెయ్యి మంది చొప్పున యోగా కార్యక్రమాలను నిర్వహిస్తారు. వీటిలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు. జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా వారోత్సవాలు జరగనున్నాయి. "ఒక జిల్లా – ఒక థీమ్"తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. పార్కులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాష్ట్రంలోని 56 పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక యోగా సెషన్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు గాను ప్రతి జిల్లాకు రూ. 25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న 1.50 లక్షల మంది యోగా శిక్షకులకు అదనంగా మరో లక్ష మందికి శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నారు.

**ప్రజలకు అందుబాటులో యోగా వీడియోలు** ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించిన 'యోగాంధ్ర' పోస్టర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. వివిధ ఆసనాలు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలపై తాను రూపొందించిన వీడియోలను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు మంతెన తెలిపారు. 8142404888 నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపడం ద్వారా లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ వీడియోలను పొందవచ్చని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు. ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని ఆయన ప్రశ్నించగా... రాబోయే నవంబరు లోపు ఆ ప్లాంట్‌ను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని జిందాల్ ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. ఇటువంటి విద్యుత్ ప్లాంట్ల వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం ఏ మేరకు పెరుగుతోంది, దాన్ని అదుపు చేయడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటనే దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. దీనిపై జిందాల్ ప్రతినిధులు స్పందిస్తూ.. కాలుష్య నియంత్రణ మండలి ఏడాదికి నాలుగుసార్లు ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తోందని ఉపముఖ్యమంత్రికి వివరించారు.

## చెరువు మధ్యలో కట్ట నిర్మించి..

## రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా

ఆక్రమించుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. సుమారు రూ.5,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు. వివరాల్లోకి వెళితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముష్కిన్ చెరువుపై కన్నేశారు. పేదలతో గుడిసెలు వేయించి, భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. గ్రామ రికార్డుల ప్రకారం 59.11 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు మధ్యలో ఏకంగా మట్టితో కట్ట నిర్మించి, 34 ఎకరాలకు పైగా భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ విషయంపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు, ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను, గుడిసెలను పూర్తిగా తొలగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు సరిహద్దుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. నగరంలోని చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# ట్రంప్‌కు మెడికల్ టెస్టులు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై శ్వేతసౌధం కీలకమైన నివేదికను విడుదల చేసింది. ట్రంప్ 'అద్భుతమైన ఆరోగ్యంతో' ఉన్నారని, కమాండర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి 'పూర్తిగా ఫిట్'గా ఉన్నారని ఆ నివేదిక స్పష్టం చేసింది. మంగళవారం వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో ట్రంప్‌కు వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ సీన్ బార్బబెల్లా ఈ నివేదికను నిన్న విడుదల చేశారు. పరీక్షల అనంతరం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ, ప్రతి ఆరు నెలలకు జరిగే తన సాధారణ వైద్య పరీక్షలు పూర్తయ్యాయని, అన్నీ పర్ఫెక్ట్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమగ్ర వైద్య పరీక్షల్లో భాగంగా 22 మంది నిపుణులు సీటీ స్కాన్, క్యాన్సర్ స్క్రీనింగ్‌లతో పాటు ఇతర పలు పరీక్షలు నిర్వహించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు** నివేదిక ప్రకారం ట్రంప్ బరువు 108 కిలోగ్రాములుగా (238 పౌండ్లు) నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పరీక్షలతో పోలిస్తే ఇది 6 కిలోలు ఎక్కువ. ఆయన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎ×) 29.7గా ఉంది. వైద్యుల ప్రకారం బీఎంఐ 30 దాటితే ఊబకాయంగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో ఆయన ఆహారం, శారీరక శ్రమ, బరువు తగ్గడంపై వైద్యులు కొన్ని సూచనలు చేశారు. అదే సమయంలో ఆయన మేధో, శారీరక పనితీరు అద్భుతంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. మేధోపరమైన సామర్థ్యాన్ని అంచనా వేసే మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్‌లో ట్రంప్ 30కి 30 మార్కులు సాధించారు. 2018, 2025లో నిర్వహించిన పరీక్షల్లోనూ ఆయన ఇదే స్కోరు సాధించడం గమనార్హం. మందుల వాడకం వల్ల ఆయన కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా మెరుగుపడ్డాయి. 2018లో 223గా ఉన్న టోటల్ కొలెస్ట్రాల్, ఇప్పుడు 143కి తగ్గింది. ఆయన చేతులపై ఉన్న గాయాలను తరచుగా కరచాలనం చేయడం వల్ల కలిగే సాధారణ సమస్యగా వైద్యులు పేర్కొన్నారు. కాళ్లలో స్వల్ప వాపు ఉన్నప్పటికీ, గతేడాది కంటే పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు.

**నివేదికకు రాజకీయ ప్రాధాన్యం** వచ్చే నెలలో 80వ పడిలోకి అడుగుపెట్టనున్న ట్రంప్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో త్వరలో జరగనున్న మధ్యంతర ఎన్నికలకు ముందు ఆయన ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను చాటిచెప్పే ప్రయత్నంలో భాగంగా ఈ నివేదికకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. ఆయనకు ముందు అధ్యక్షుడిగా ఉన్న డెమొక్రాట్ నేత జో బైడెన్, వయసుపై ఆందోళనల నేపథ్యంలో 2024 అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన శారీరక, మానసిక సామర్థ్యంపై ఎలాంటి సందేహాలకు తావులేదని చాటిచెప్పేందుకు ఈ నివేదిక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'జెన్ జీ'.. చూస్తోంది జాగ్రత్త!

..మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యువతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు...స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది. ..డెబ్బై అయిదేళు పైబడిన ప్రధాని మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్ గాంధీ యువతను ఆకట్టుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించకుండా కాలం చెల్లిన విధానాలు, వివాదాలతోనే ఆ పార్టీ ముందుకు వెళుతోంది.

..మోదీ అధికారంలోకి వచ్చి పన్నెండేళ్లు అవుతోంది. ప్రజల్లో ఆయన పట్ల కూడా కొంత విముఖత ఏర్పడటం మొదలైంది. ప్రతిపక్షం బలంగా లేనప్పుడు ప్రజలే ప్రతిపక్షం బాధ్యత తీసుకుంటారు. బొద్దింకల ఉద్యమమే ఇందుకు నిదర్శనం. అభిజిత్ అనే ఒక దళిత యువకుడు సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఫాలోవర్ల సంఖ్య భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలను మించిపోయింది...ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో ఇప్పుడు జవాబుదారీతనం లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసుకుంటున్నాయి. ..నేపాల్, బంగ్లాదేశ్‌లో ప్రజల్లో తిరుగుబాటుకు ప్రభుత్వాలలో జవాబుదారీతనం లోపించడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. దురదృష్టవశాత్తు మన దేశంలో కూడా రాజకీయ వ్యవస్థ మీదే కాదు – కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, మీడియా పట్ల కూడా ప్రజల్లో అసంతృప్తి ఉంది. ఈ నేపథ్యంలోనే బొద్దింకల పార్టీ పుట్టుకొచ్చింది. ..అభివృద్ధి మాత్రమే ఓట్లు తెచ్చి పెట్టదు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఫీల్ గుడ్ భావన కల్పించాలి. అది రావాలంటే ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో జవాబుదారీతనాన్ని నెలకొల్పాలి. రాష్ట్రంలో మూడో పార్టీకి చోటు లేదని భావించడానికి లేదు. జెన్ జీ జెన్ ఆల్ఫా! ఇప్పుడు కొత్తగా బొద్దింకలు! ఈ పదాలు వినపడినప్పుడల్లా మన దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఉలిక్కిపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలుఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. ఫలితంగానే జెన్ జీబొద్దింకలు వంటి నినాదాలు పుట్టుకొచ్చి సంప్రదాయ రాజకీయ పార్టీలను తుడిచిపెడుతున్నాయి. మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు. నవతరంతో పార్టీ అనుబంధాన్ని పటిష్ఠం చేసే ప్రయత్నం చేశారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చంద్రబాబు యువత ప్రాధాన్యాన్ని గుర్తించినట్టుంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా సామాజిక మాధ్యమాలలో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నిన్నటి తరానికి చెందిన ఈ ఇరువురు నాయకులూ రేపటి తరం గురించి ఆలోచించడానికి కారణం లేకపోలేదు. ఈ క్రమంలో ముందుగా కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకుందాం. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది. ఫలితంగా ప్రజల్లో జాతీయ భావం మసకబారింది. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీ కూడా నేటి తరానికి దూరమైంది. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కూడా మరో ప్రధాన కారణం. నాయకులు అవినీతి రొచ్చులో మునిగితేలడం వల్ల ప్రజలకు కాంగ్రెస్ దూరమైంది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాల గురించి ఈ తరానికి పెద్దగా తెలియదు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు కూడా చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోలేదు. అధికారాన్ని బాధ్యతగా కాకుండా సంపాదనకు మార్గంగా భావించడం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల ప్రజలకు ముఖం మొత్తింది. ఫలితంగా నవ తరానికి ఆ పార్టీ దూరమైంది. విచిత్రమేమిటంటే, డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించకుండా కాలం చెల్లిన విధానాలు, వివాదాలతోనే ఆ పార్టీ ముందుకు వెళుతోంది. ఈ కారణంగానే ఉత్తర భారతంలో ఆ పార్టీ తన అస్తిత్వాన్ని దాదాపుగా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మనం ఎందుకు దూరమయ్యామనే ఆత్మపరిశీలన చేసుకోకుండా... ఐదారు దశాబ్దాల క్రితం కమ్యూనిస్టుల నోటి వెంట వెలువడిన నినాదాలను, వారు అనుసరించిన విధానాలను కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చుకుంది. తరం మారినప్పుడల్లా ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలు మారుతుంటాయని గుర్తించలేకపోతోంది.

**చైనాను చూసైనా...** చైనాలో చోటుచేసుకున్న తియాన్మెన్ స్క్వేర్ ఉదంతాన్నే తీసుకుందాం. అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు చేస్తున్న కఠిన ఆంక్షలకు వ్యతిరేకంగా యువత గొంతు వినిపించింది. నిరసనలు ఉద్యమ రూపం సంతరించుకున్నాయి. నాటి ఉద్యమాన్ని అక్కడి ప్రభుత్వం అణచివేసినప్పటికీ... ఆ తర్వాత తన విధానాలను సవరించుకుంది. అంతకు ముందు అమలు చేసిన కఠిన నిబంధనలను సడలించి అనేక వెసులుబాట్లను కల్పించింది. ఇప్పుడు చైనాలో పగటిపూట కమ్యూనిజం, రాత్రి పూట క్యాపిటలిజం అమల్లో ఉంటున్నాయి. సౌకర్యాలు, విలాసాల కోసం పాశ్చాత్య దేశాల వైపు చూసే అవసరం లేకుండా చేశారు. ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం అంతరించిపోయినా చైనాలో మాత్రం వర్ధిల్లుతోంది. గ్లోబలైజేషన్ ప్రభావం ప్రపంచ దేశాలను చుట్టుముడుతున్న వేళ మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సోషలిజం, సెక్యులరిజం వంటి విధానాలను సవరించుకోకుండా పాత విధానాలనే పట్టుకువేలాడింది. ప్రపంచీకరణ ప్రభావం మన దేశంలో గ్రామాలకు కూడా విస్తరించిన వాస్తవాన్ని విస్మరించింది. సెక్యులరిజం కూడా శ్రుతి మించుతోందని ప్రజలు భావిస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించలేదు. ఈ కారణంగానే ప్రధాని మోదీ తిరుగులేని నేతగా ఎదిగారు.

**'కాక్రోచ్' కలకలం** మోదీ అధికారంలోకి వచ్చి పన్నెండేళ్లు అవుతోంది. ప్రజల్లో ఆయన పట్ల కూడా కొంత విముఖత ఏర్పడటం మొదలైంది. ప్రతిపక్షం బలంగా లేనప్పుడు ప్రజలే ప్రతిపక్షం బాధ్యత తీసుకుంటారు. బొద్దింకల ఉద్యమమే ఇందుకు నిదర్శనం. అభిజిత్ అనే ఒక దళిత యువకుడు సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఫాలోవర్ల సంఖ్య భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలను మించిపోయింది. ఇదంతా రోజుల వ్యవధిలోనే జరగడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కాక్రోచ్ జనతా పార్టీకి ఫాలోవర్లు అమాంతం పెరగడం వెనుక ఏదో ఉందని భావించిన కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియాలో ఆ పార్టీ ఖాతాలను స్తంభింపజేసింది. అంతటితో పనైపోయిందని ప్రధాని మోదీ రిలాక్స్ అవలేదు. నవతరం ఏం కోరుకుంటున్నదో తెలుసుకొనే పనిలో ప్రస్తుతం ఆయన ఉన్నారు. యువతరంలో అసంతృప్తి నెలకొంటే ఏం జరుగుతుందో ప్రధానికి బాగా తెలుసు. తమిళనాడు ఎన్నికల్లో ఏం జరిగిందో చూశాం కదా! ఆ రాష్ట్రంలో ద్రవిడ పార్టీలకు తప్ప మరో పార్టీకి చోటు ఉండదన్న భావన ఉండేది. ఈ కారణంగానే డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు రిలాక్స్ అయ్యాయి. ద్రవిడ వాదానికి నేటి తరం దూరమైందని పెరియార్, అన్నాదురైల ప్రభావం నవ తరంపై లేదని గుర్తించలేకపోయారు. ఫలితంగానే సినీ నటుడు జోసెఫ్ విజయ్ నాయకత్వంలో టీవీకే పార్టీ ఆవిర్భవించింది. తమిళ యువత మూకుమ్మడిగా విజయ్ వైపు ఆకర్షితులయ్యారు. దశాబ్దాల చరిత్ర ఉన్న డీఎంకే, అన్నాడీఎంకేలు ఓటమిపాలయ్యాయి. ఆ పార్టీలకు ఇప్పుడు మిగిలింది చరిత్ర మాత్రమే. డీఎంకే పార్టీ వారసుడిగా యువకుడైన ఉదయనిధి స్టాలిన్ తెర మీదకు వచ్చారు. అయినా యువతరం జోసెఫ్ విజయ్ వైపే మొగ్గు చూపారు. అంటే యువతరం కేవలం యువ నాయకత్వాన్నే కాదు కొత్తదనం ఏదో కోరుకుంటోందని భావించాలి. యువ నాయకత్వం ఉంటే చాలు అని అనుకోవడానికి లేదు. అలా అయితే రాహుల్ గాంధీ ముందు ప్రధాని మోదీ నిలబడలేరుకదా! నవతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని తమిళనాడు ఫలితం రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండింది. తమిళనాడు ఎన్నికలు ఇందులో నిజం లేదని రుజువుచేశాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచలేదు. అయినా యువతరం మద్దతుతో అధికారంలోకి వచ్చారు.

# మోటార్లకు మీటర్లు...

తప్పుకుంటుందా? అని నిలదీశారు. 'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మేనల్లుడిపై దాడి...

కలకలం రేపింది. ఈ ఘటనకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం మమతా బెనర్జీ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "పాలకులు హంతకులుగా మారారు. బీజేపీ సిగ్గుపడాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆమె తన పోస్టులో పంచుకున్నారు. ఎన్నికల హింసలో ప్రాణాలు కోల్పోయిన సంజూ కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అభిషేక్‌పై బీజేపీ మద్దతు ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ఈ దాడిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతకు ఉద్దేశపూర్వకంగానే సరైన పోలీస్ భద్రత కల్పించలేదని, ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించాలని, ఇలాంటి దాడులను నివారించాలని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ ప్రతిపక్ష నేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. టీఎంసీ కీలక నేతపై జరిగిన ఈ దాడి, బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం ద్వేషపూరిత, హింసాత్మక రాజకీయాలు మాత్రమే చేయగలదని నిరూపించిందన్నారు. సున్నితమైన వాతావరణంలో పోలీసుల గైర్హాజరు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.

## జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం...

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. జూన్ 3వ తేదీ సాయంత్రం 5:15 గంటలకు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తు నిపుణులు గురూజీ ఆరాధ్య స్వయంగా ఈ ముహూర్తాన్ని నిర్ణయించినట్లు శనివారం ప్రకటించారు. శివకుమార్ నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన గురూజీ ఆరాధ్య, జూన్ 3 బుధవారం రోజు వృశ్చిక లగ్నంలో ప్రమాణ స్వీకారానికి శుభప్రదంగా ఉంటుందని తెలిపారు. వాస్తవానికి జూన్ 5వ తేదీని పరిశీలించినా, ఆ రోజు ఓ ముఖ్యమైన వ్యక్తి అందుబాటులో ఉండరన్న కారణంతో జూన్ 3ని ఖరారు చేసినట్లు ఆయన వివరించారు. శివకుమార్ జాతకానికి సంబంధించిన జ్యోతిష్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ బెంగళూరులోని అజ్జయ్య మఠాన్ని సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కలిసిన అనంతరం ఆయన స్వామీజీతో భేటీ అయినట్లు సమాచారం. మరోవైపు, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా డీకే శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధరామయ్య సీఎల్పీ నేతగా (తదుపరి సీఎంగా) డీకేఎస్ పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు:

ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు. సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు. భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

# బాల్క సుమన్ అరెస్టు

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాంపల్లి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్కసుమన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై నాంపల్లిలోని సింగరేణి భవన్ ఎస్ అండ్ పీసీ విభాగం జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి.ఆనంద్ నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నాంపల్లి పోలీసులు.. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద బాల్క సుమన్‌ను శనివారం అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. సుమన్ అరెస్టు వార్త తెలుసుకొని బీఆర్ఎస్ కార్యకర్తలు, సుమన్ అనుచరులు పెద్ద సంఖ్యలో నాంపల్లి పోలీస్టేషన్ వద్దకు చేరుకున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు స్టేషన్ చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇతరులు పోలీసుస్టేషన్‌లోకి రాకుండా ప్రధాన ద్వారానికి తాళం కూడా వేశారు. పోలీసుస్టేషన్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, బాల్క సుమన్ అనుచరులను పోలీసులు అక్కడ నుంచి చెదరగొట్టారు. అనంతరం శనివారం రాత్రి సమయంలో బాల్క సుమన్‌ను హిమాయత్‌నగర్‌లోని న్యాయమూర్తి ఇంటి వద్దకు నాంపల్లి పోలీసులు తీసుకెళ్లారు. అయితే, ఎలాంటి అనుమతి లేకుండా బాల్క సుమన్‌ను తమ అపార్ట్‌మెంట్‌లోకి తీసుకొచ్చిన పోలీసులపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అనుమతించే వరకు బయట వేచి చూడాలని ఆదేశించారు. దీంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది, బాల్కసుమన్ అభిమానులు, న్యాయవాదులు న్యాయమూర్తి ఆదేశాల కోసం రాత్రి 11.20 గంటల వరకు బయటే వేచి ఉన్నారు. కాగా సుమన్‌ను 14 రోజుల రిమాండ్ కు తరలించాలని అర్ధరాత్రి తర్వాత జడ్జి ఆదేశించారు. కాగా, సింగరేణి కంపెనీ ఆస్తులను ధ్వంసం చేయాలని రెచ్చగొట్టే ప్రసంగం చేసిన కేసులో బాల్క సుమన్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌కు కాలం చెల్లిపోయింది. ముందస్తు బెయిల్ కోసం సుమన్ హైకోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఈలోగా పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేయడంతో ముందస్తు బెయిల్ పిటిషన్‌కు కాలం చెల్లిపోయింది. ఇప్పటికే అరెస్ట్ జరిగిన నేపథ్యంలో సుమన్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది.

# విద్యే శక్తి - చదువే భవిష్యత్తు.





**మాదిగ సమాజ ప్రగతికి విద్యే మార్గం.**

**ఘనంగా గో టు విలేజ్ కార్యక్రమ నిర్వహణ.**

**బేతంచెర్ల మే 30 (నంది పత్రిక ).** మాదిగ సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన బలం అనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో "గోటు విలేజ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి & ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ సూచనలతో "గో టు విలేజ్" కార్యక్రమం బేతంచెర్ల మండలం, అంబాపురం గ్రామం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వల్లంపాటి అనిల్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు లొద్ద మధుసూదన్ మాదిగ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు చెన్నూరు అఖిల్ మాదిగలు హాజరై యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ సమాజ భవిష్యత్తు విద్యతోనే మారుతుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నప్పటి నుంచే పాఠశాలకు పంపించి ఉన్నత చదువులు చదివించాలి అని పిలుపునిచ్చారు. 10వ తరగతి అనంతరం విద్యార్థులు పాలిటెక్నిక్, అగ్రికల్చర్, హార్టికల్చర్ వంటి కోర్సుల్లో చేరాలని, ఇంటర్‌లో ఎంపీసీ , బైపీసీ హెచ్ఈసి గ్రూపులను ఎంచుకొని, ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని సూచించారు. డిగ్రీలు, పీజీలు, ఎంఫిల్, పీహెచ్‌డీలు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల కోశాధికారి రత్నం మాదిగ, చంద్ర మాదిగ, అది మాదిగ,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మ్యాన్ హోల్ కు రక్షణ కల్పించండి.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు.**

**నంద్యాల సిటీ బ్యూరో మే 30 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ లో మ్యాన్ హోల్ కు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ లో కేశవరెడ్డి పాఠశాలకు వెళ్ళే రహదారిలో మ్యాన్ హోల్ నోరు తెరుచుకుని ఉంది.రాత్రివేళల్లో మ్యాన్ హోల్ కనిపించక ఎందరో క్రీడపడి గాయాలయ్యాయి.వాట్స్ అప్ గవర్నర్ అని ఫోటోలు తీసి మున్సిపల్ కమిషనర్ కు పంపించినా ఫలితం లేదని ఆ ప్రాంత ప్రజలు పేర్కొన్నారు.అధికారులు ఇప్పుడైనా మ్యాన్ హోల్ కు రక్షణ కల్పించి,ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# ఇది విన్నారా...ఇలా ఎవరైనా చేస్తారా.

**డివైడర్లో మొక్కలకు కాల్వ మట్టి వేస్తారా.**
**మొక్కలు నాటితే బతుకుతాయా.**
**కాదండీ ఆదివేస్తే కాంట్రాక్టర్,అధికారులు బతుకుతారు.**
**అడిగేవారు లేక మున్సిపల్ అధికారుల ఇష్టారాజ్యం.**

**నంద్యాల సిటీ బ్యూరో మే 30 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపల్ అధికారులు దేశంలో సారి,సారి ప్రపంచంలో ఎవరూ చేయలేని రికార్డ్ సృష్టించి అందరితో శహబాస్ అనిపించుకున్నారు.పద్మావతి నగర్ లో ఎవరి నోట విన్నా ఇది చూసారా,ఇది విన్నారా,ఇలా ఎవరైనా చేస్తారా అనే సమాధానం హాట్ టాపిక్ గా మారింది.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం పద్మావతి నగర్లో సి. సి.రోడ్డు నిర్మాణం పూర్తి అయిన విషయం విదితమే.రోడ్డు పూర్తి కావడంతో డివైడర్లు చిన్నగా కావడంతో వాటి స్తానంలో ఎత్తు పెంచివేశారు.మధ్యలో మొక్కలు నాటడం మామూలే.ఇక్కడే అసలు చరిత్ర సృష్టించారు.మొక్కలు ఏపుగా పెరగటానికి మంచి మట్టిని వాడతారని అందరికీ తెలుసు.వాస్తవానికి పొలాల్లో నుంచి మట్టి తీసుకొచ్చి వాటి మధ్య వేసి మొక్కలు నాటుతారు.డివైడర్ల మధ్యలో వేసే మట్టి కాల్వల్లో మట్టి కూడా వేస్తారని ఎవరు సలహా ఇచ్చారో తెలియదు కానీ కాల్వల్లో తీసిన మట్టిని డివైడర్లలో వేయడం విశేషం.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొక్కలకు వేసే మట్టి నాణ్యత పరిశీలించి వేయాల్సి ఉంది.డివైడర్ల మధ్యలో లోపల పైపులు ఉంటాయని తెలియదా కాల్వలో మట్టి వేస్తే కొద్ది రోజులకే పైపులు దెబ్బ తింటాయి,నాటిన మొక్కలు వాడిపోతాయి.ఈ మట్టి శాంపిల్ ల్యాబ్ కు పంపిస్తే అసలు విషయం తెలుస్తోంది.నంద్యాలలో ఎక్కడైనా పనులు చేస్తుంటే వాటిని పర్యవేక్షణ అధికారులు ,సిబ్బంది ఎవరో ఒకరు ఉండాలి కానీ ఎక్కడ పని చేసినా ఎవరు ఉండరు.ఇప్పటికే వేసవి కాలంలో దాదాపు 8 లక్షలతో మొక్కలు నాటడం అవి ఎండిపోవడం,కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించడం చక,చక చెల్లించడం అయిపోయినట్టు సమాచారం.డివైడర్ లలో కాల్వ మట్టి వేస్తే మొక్కలు బతుకుతాయో లేదో తెలియదు కానీ కాంట్రాక్టర్లు,అధికారులు మాత్రం బతుకుతారు అనేది నిగ్నసత్యం.

కొందరు మాత్రం కాల్వ మట్టి కాదు డంపింగ్ యార్డ్ లో ఉన్న వర్మీ కంపోస్ట్ వాడారు అని వాదిస్తున్నారు.ఏది ఏమైనా ఫ్రీ గా వచ్చే కాల్వ మట్టి వేసారో మొక్కలు బతికే మట్టి వేసారో అధికారులు చెప్పాలి ఉంది.మున్సిపల్ అధికారులు ను అడిగే వారు లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.నంద్యాలలో రాజకీయ నాయకులు,అధికారుల పని తీరు ఫ్లాప్ అని ప్రజలు పేర్కొనడం విశేషం.

# డివైడర్లలో శుభ్రత పనులు చేపట్టాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలో రహదారులతో పాటు విభాగినులు (డివైడర్లు), రహదారుల పక్కన ఉన్న ప్రాంతాలను సైతం శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శనివారం ఆయన బుధవారపేట, సి.క్యాంపు, అమ్మ హాస్పిటల్ కూడలి ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర సుందరీకరణకు పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న డివైడర్లలో పెరిగిన కలుపు మొక్కలు, చెత్తాచెదారం, ఎండిన కొమ్మలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. రోడ్ల పక్కన చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, పారిశుధ్య సిబ్బంది కేటాయించిన ప్రాంతాల్లో ప్రతిరోజూ విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని పర్యవేక్షక సిబ్బంది ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువలు, డ్రైన్లలో పూడిక పేరుకుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై, డివైడర్లలో వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# పొగ ఆరోగ్యానికి సెగ-పొగను వీడుదాం ప్రాణాన్నినిలుపుధాం

**నంది పత్రిక:** పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ1987 నుండి నిర్వహిస్తుంది.ఆరోగ్యమే మహా భాగ్యం అనేది మన పెద్దలు చెప్పిన మాట కాని నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి ఒత్తిడి క్షణకానందం కోసం అలవాటు చేసుకుంటున్న ధూమపాన వ్యసనం మనుషులను అకాల మృత్యువువైపు నడిపిస్తుంది.ప్రాణాంతక వ్యసనాలలో అగ్రస్థానంలో ఉన్నది పొగాకు.ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక క్యాలెండర్ తేది కాదు ఇది మానవాళిని పట్టి పీడుస్తున్న మహమ్మారిపై యుద్ధ ప్రకటన. 2026 థీమ్. ఈ సంవత్సరం ప్రాధాన్యత నికోటిన్ ఆకర్షణను బట్టబయలు చేయడం నీకోటీన్ మరియు పొగాకు వ్యసనాన్ని అడ్డుకోవడం" అనే నినాదంతో ముందుకు వస్తుంది.సాంప్రదాయ సిగరెట్లు బీడిలతో పాటు నేడు మార్కెట్లోకి వస్తున్న ఈ సిగరెట్లు ఫ్లేవర్స్ నికోటిన్ పౌచులు యువతను ఫ్యాషన్ పేరుతో తప్పుతోవపట్టిస్తున్నాయి.హానికరమైన ధూమపానం నుండి యువతను రక్షించడం ఈ రోజు ఉద్దేశం.పొగాకు గుట్కావినియోగం,మరణాలు :సిగరెట్లు బీడీలు గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమంది క్యాన్సర్ గుండె జబ్బులు మరియు ప్రాంతక వ్యాధులతో మరణిస్తున్నారని వైద్య ఆరోగ్యసర్వేలువెల్లడిస్తున్నాయి.ప్రాణాంతక మరణాలను అరికట్టడం. యువత పొగాకు బారిన పడకుండా రక్షించడం. పొగాకు రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు కృషి చేయడం.ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు:ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది పైగాపొగాకువాడకం వల్ల మరణిస్తున్నారు. భారత దేశంలో15 ఏళ్లకు పై బడిన వయసు వారిలో 24.34 కోట్ల మంది పొగాకు వినియో గిస్తున్నారు. పురుషులు 19.41 కోట్లు మంది మహిళలు 4.93 కోట్లు మంది ఉన్నారు. 10.2 కోట్ల మంది ధూమపానం చేస్తున్నారు. పొగతాగే వారిలో పురుషులు 9.3 కో ట్లు ఉండగా స్త్రీలు 72 లక్షలమంది ఉన్నారు.పోగాకు వినియోగం:గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4:దేశవ్యాప్తంగా 13బి 15 ఏళ్ల వయసు బడిపిల్లల్లో 8.5 శాతం మంది పొగాకు వాడుతున్నట్లు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టిన గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4 లో తేలింది. మగ పిల్లల్లో 9.6 శాతం ఆడపిల్లల్లో 7.4 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వాడుతున్నారు. 29.5 శాతం మంది విద్యార్థులు పరోక్ష ధూమ పాన ప్రభావానికి లోనై పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి.ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల పెరుగుతున్న మరణాలు:ఇందులో దారుణమైన విషయం ఏమిటంటే తాము స్వయంగా ధూమపానం చేయకపోయినా ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల దాదాపు 12 లక్షల మంది అమాయకులు మృత్యువాత పడుతున్నారు.భారత దేశంలో క్యాన్సర్ మరణాల్లో దాదాపు 50 శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయని వైద్య ఆరోగ్య సర్వేలు తెలుపుతున్నాయి.శరీరాన్ని గుళ్ళ చేసే నిశ్శబ్ద శత్రువు పొగాకు:పొగాకులో ఉండే నికోటిన్అనే రసాయనం మనిషిని బానిసగా మారుస్తుంది.పొగాకును నమలడం వల్ల శరీరంలో కలిగే నష్టాలు అపారం. నికోటిన్ వదిలేరసాయనం వల్ల నష్టాలు చాలా ఉన్నాయి . నీకోటిన్ వినియోగం వల్ల పలు ఆర్థిక సామాజిక విపత్తు లు సంభవించే ప్రమాదాలుఉన్నాయని,సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచంలో పొగ తాగే వారి సంఖ్య:డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక ప్రకారం ప్రపంచంలో పొగతాగే వారి సంఖ్య 2000 సంవత్సరంలో 135 కోట్లు ఉండగా 2024 నాటికి 120 కోట్లకు తగ్గింది.ఈ సిగరెట్ల వాడకం ప్రజారోగ్యానికి పొగలి డబ్ల్యూ హెచ్ ఓ ఈ సిగరెట్ల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.నికోటిన్ ఉత్పత్తులను పెంచుకోవడానికి వ్యాపార సంస్థలు ఈ సిగరెట్ వ్యాప్తిని పెంచుతున్నాయి. సాధారణ సిగరెట్ తో పోలిస్తే ఈ సిగరెట్ 4 రెట్లు ఎక్కువ ప్రమాదకరమని పలు సర్వేల్లో తేలింది . ఈ సిగరెట్ల వినియోగాన్ని ప్రభుత్వాలు కట్టుదిట్టం చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ సిగరెట్లు ఆన్లైన్లో వివిధ రూపాల్లో విచ్చలవిడిగా లభిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.పిల్లలు యువకులు మొదటి సరదాగా ఈ సిగరెట్ వాడకానికి అలవాటుపడుతున్నారనిపలు సర్వేలు పేర్కొంటున్నాయి.అనేక వైద్య ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మిది మంది 18 ఏళ్లలోపు వయసువారే ఉన్నారని తేలింది .చాలామంది పిల్లలు 11 ఏళ్ల వయసులోనే పొగాకు ఉత్పత్తుల ను వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారని తేలింది.వ్యాపార సంస్థలు లాభాలు:వ్యాపార సంస్థలు తమ పొగాకు ఉత్పత్తులను అమ్ముకోవడానికి వివిధ ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా అమాయకులైన పిల్లలు యువతను ఆకర్షిస్తున్నాయి.మానవ వనరుల కొరత:ఈ సిగరెట్ వేవ్ పెన్ ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నికోటిన్ మత్తు కలిగించే ఇతర రసాయనాలను పీల్చే సంస్కృతి బడి పిల్లలో పెరిగిపోతుంది. దేశ భవిష్యత్తును కాపాడే భావి పౌరుల ఆరోగ్యం దెబ్బతింటుంది.బాలలు యువత ధూమపానం 'గుట్కా వినియోగం నుంచి దూరంగా ఉంచాలి.లేనిచో దేశాభివృద్ధికి దోహదపడే మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.సిగరెట్ల ఉత్పత్తుల నిషేధ చట్టాలను అమలు చేయాలి: 1)డబ్ల్యూ హెచ్ ఓ హెచ్చరికలను ప్రపంచ సభ్య దేశాల ప్రభుత్వాలు తుచ తప్పకుండా అమలు చేయాలి.



2)ప్రభుత్వంఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం సిగరెట్ల ఉత్పత్తుల నిషేదచట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి. 3)బస్టాండ్లు 'రైల్వే స్టేషన్లు 'సినిమా థియేటర్లు వ్యాపార సముదా యాలలో బహిరంగ ప్రదేశాలలో పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలను ప్రకటనలను నిషేధించాలి. 4)విద్యాసంస్థల చుట్టూ వంద గజాల పరిధిలో ఉన్న దుకాణాల్లో షాపుల్లో పొగాకుసిగరెట్అమ్మరాదు.పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిర్వహించే దుకాణాలు సంస్థల మీద చర్యలు చేపట్టాలి. 5)పిల్లలకు మైనర్లకు సిగరెట్లు గుట్కాలను విక్రయించే వారిపై కఠిన చర్యలుతీసుకోవాలి. 6)ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన ఈ సిగరెట్చట్టాన్నిపూర్తిస్థాయిలో అమలు చేయాలి. 7)పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రభుత్వం ప్రచారంచేయాలి. 8)విద్యాసంస్థల్లోసదస్సులునిర్వహించాలి.పాఠశాలలో కళాశాలలో పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాల మీద సదస్సులు సమావేశాలునిర్వహించాలి. కౌన్సిలింగ్ సెంటర్స్ఏర్పాటుచేయాలి. 9)బహిరంగ ప్రదేశాలతో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.పొగాకు వల్ల కలిగే నష్టాలు,ఆరోగ్యసమస్యలు:పొగతాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు ఆర్థిక నష్టాల గురించి యువత కు కౌన్సిలింగ్ ఇవ్వాలి. హెల్ప్ లైన్ కేంద్రాలు అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యమే మహాభాగ్యం ధూమపానం నుండిమనల్నిమనంరక్షించుకోవాలి.సమాజాన్ని రక్షించాలి. ఇది సామాజిక బాధ్యత కేవలం పొగాకు నిషేధం పొగతాగడం ఒక్క.రోజు నినాదాలకే పరిమితం కాకూడదు.పొగ తాగడం శాశ్వతంగా తగ్గించాలి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున పొగతాగమనిపొగవద్దుఆరోగ్యం ముద్దు.అని ప్రతిజ్ఞ చేయాలి.ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు పొగాకు రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ

**ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్**

# జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి 40 ఎంఓయులు చేసుకోవడం జరిగిందని, ఇందులో 35 పరిశ్రమలకు సంబంధించి భూమి సందర్శన పూర్తయిందన్నారు..11 పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని, మిగిలిన వాటికి కూడా శంకుస్థాపనలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి 11, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నుండి ఒకటి పెండింగ్లో ఉన్నాయని, వీటికి గడువు లోపల అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అదే విధంగా పీఎంఈజిపి కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన రుణాలను మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు.. ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద 6 క్లైములకు రూ.80.45 లక్షలు మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపిందని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో పరిశ్రమల శాఖ డిడి జవహర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..



## హైదరాబాదులో జపనీస్ ట్రెండ్.. ఐస్‌తో తయారైన గ్లాసులో కాఫీ!

హైదరాబాద్ కేఫ్ కల్చర్‌లో ఓ సరికొత్త ట్రెండ్ నగరవాసులను ఆకట్టుకుంటోంది. జపనీస్ కేఫ్ సంస్కృతి స్ఫూర్తితో, నగరంలోని 'ఎట్-సి' (జ్-ాఉ) అనే కేఫ్ వినూత్నమైన అనుభవాన్ని అందిస్తోంది. ఇక్కడ ఐస్ ముక్కలు వేసిన కాఫీకి బదులుగా, స్వచ్ఛమైన ఐస్‌తోనే తయారు చేసిన గ్లాసులో కాఫీని సర్వ్ చేస్తున్నారు.జపాన్‌లోని టోక్యో, ఒసాకా నగరాల్లో ప్రాచుర్యం పొందిన ఈ విధానాన్ని ఇక్కడ ప్రవేశపెట్టారు. సాధారణ ఐస్ ముక్కల్లా కాకుండా, ఈ ఐస్ గ్లాస్ చాలా నెమ్మదిగా కరుగుతుంది. దీంతో డ్రింక్ రుచి, ఉష్ణోగ్రత సమయం గడిచేకొద్దీ మారుతూ, ఓ కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ గ్లాస్‌లోని డ్రింక్ తాగే కొద్దీ, అది లోపలి నుంచి కరుగుతూ వస్తుంది. ఈ ప్రత్యేకమైన ఐస్ గ్లాస్ తయారీకి 48 నుంచి 56 గంటల సమయం పడుతుంది. =ూ, ఖఎ టెక్నాలజీలతో శుద్ధి చేసిన నీటిని నెమ్మదిగా ఫ్రీజ్ చేయడం వల్ల ఇది పూర్తి పారదర్శకంగా, దృఢంగా ఉంటుంది.

# ప్రజలను చైతన్యపరిచేందుకే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'






**రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ సీడీఎంఏ పి. సంపత్ కుమార్**

**పారిశుద్ధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**అపరిశుభ్రత సృష్టించే వారిపై జరిమానాలు, కేసులు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావడానికే ప్రభుత్వం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) పి. సంపత్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపు అశ్విని ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ కాలువ, గణేష్‌నగర్ శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లోని సుద్దవాగులో పూడికతీత, పారిశుద్ధ్య పనులను సీడీఎంఏ, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాల పాటు నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతలో గణనీయమైన మార్పు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజల సహకారం ఉంటే నగరాలు ఎంత పరిశుభ్రంగా మారగలవో ప్రత్యక్షంగా చూపించడమే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' లక్ష్యమన్నారు.మొదటి వారంలో రహదారులు, కూడళ్లు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టగా, రెండో వారంలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో డ్రైన్లు, కాలువలు, నాళాల పూడికతీత, శుభ్రత పనులు చేపడుతున్నట్లు వివరించారు.పరిశుభ్రతలో స్థానిక సంస్థల పాత్ర 80 శాతం ఉంటే, మిగిలిన 20 శాతం ప్రజల భాగస్వామ్యమే కీలకమన్నారు. కర్నూలులో కె.సి. కాలువను నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో ఎంతో అందంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల మరింత అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బయో-మైనింగ్, ఈ-ఆటోల పంపిణీ వంటి కార్యక్రమాలకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు ఇటీవల సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు లభించాయని చెప్పారు. రహదారులపై చెత్త వేస్తున్న వారిపై భారీ జరిమానాలు విధించేలా త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తామని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో పాల్గొనేందుకు సీడీఎంఏ కర్నూలుకు రావడం సంతోషకరమన్నారు. మూడో వారంలో వాణిజ్య ప్రాంతాల శుభ్రతతో పాటు వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.హంద్రీ నది శుభ్రత కార్యక్రమానికి మున్సిపల్ శాఖ సహకారం అందించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం, చైతన్యం ఉంటేనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమన్నారు. నగరంలో ప్రతిరోజూ సుమారు 225 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ప్రజలు ఇంటి వద్దే వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థకు అందిస్తే ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు.నగరంలో ఇప్పటికే లక్షల టన్నుల చెత్తను బయో-మైనింగ్ ద్వారా గణనీయంగా తగ్గించగలిగామని తెలిపారు. నగర స్వచ్ఛత కోసం నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, రహదారులు, డ్రైన్లు, వాణిజ్య ప్రాంతాలు, ప్రజా మరుగుదొడ్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను రహదారులపై, కాలువల్లో వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇంటి వద్దే వ్యర్థాలను వర్గీకరించి అందించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్ రామకృష్ణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, బోనాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావలసిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలి






**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పెన్షన్ నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ , ఎస్టీ అత్యాచార కుటుంబ బాధితులకు విడుదలైన నిధులకు సంబంధించిన సీఎఫ్ఎంఎస్ ఐడీల సృష్టిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగానికి సంబంధించి ఇప్పటికే కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా త్వరితగతిన ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ భూముల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపడుతున్నారని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరలో సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గృహ స్థలాల కేటాయింపులో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కూడా అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. సంప్రదాయ గృహ స్థలాల కేటాయింపుకు బదులుగా అవసరమైన అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలను కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలోని హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టాయిలెట్ల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. 10 నుంచి 15 రోజుల్లో సంబంధిత పనులు పూర్తికానున్నాయన్నారు. హాస్టళ్లలో ఆర్ఓ ప్లాంట్లు, మెష్‌లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కూడా విస్తృతంగా చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అదే విధంగా సంబంధిత కార్యక్రమానికి డి వి ఎం సి సభ్యులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం యొక్క ఫోటోలను తనకు పంపాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ నిర్వహణ కు సంబంధించి వచ్చే సోమవారం నుండి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డి వి ఎం సి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు.. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా ఏపిడి మాధవి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులసి దేవి, డివిఎమ్ సి సభ్యులు మాలతి, సురేంద్ర, మద్దిలేటి, వెంకట నాగరాజు, రవి కుమార్, మధు నాయక్, రాజేంద్ర ప్రసాద్, సురేష్ గౌడ్, మద్దిలేటి, స్కావెంజర్ కమిటీ సభ్యులు ధర్మరాజు, రాజేంద్రప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భారీగా సారా స్వాధీనం.

**50 లీటర్ల సారా, 4 క్వింటాళ్ల బెల్లం పట్టివేత**

**1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో కోటియా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చౌల తండా, జాల్ తండా, అర్లగడ్డ తండాలలో శనివారం విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ సారా తయారీ కేంద్రాలపై దాడులు చేపట్టి భారీ మొత్తంలో సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.తనిఖీల్లో 50 లీటర్ల నాటుసారా, 4 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పట్టికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అదేవిధంగా తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా సారాయి తయారు చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్, మరిపెడ ఎస్సై గంద్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్సై కుశ్ కుమార్‌తో పాటు 25 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో అక్రమ సారా తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, ఐఏఎస్.**




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** అంతర్జాతీయ యోగా దినోత్సవం2026ను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, ఐఏఎస్ ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా 12,62,635 మంది యోగా రిజిస్ట్రేషన్లు నమోదు చేసి ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం ఆ సంఖ్యను అధిగమించే లక్ష్యంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

**ముఖ్య ఆదేశాలు:** యోగాంధ్ర" ప్రచార కార్యక్రమాన్ని జూన్ 7 నుండి జూన్ 21 వరకు నిర్వహించాలి. యోగా గురువులు, ట్రైనర్లు మరియు మాస్టర్ ట్రైనర్ల నమోదును జూన్ 7వ తేదీలోపు పూర్తి చేయాలి.యోగా సిటిజన్ రిజిస్ట్రేషన్లను జూన్ 14వ తేదీలోపు పూర్తి చేయాలి.పాఠశాలలు, కళాశాలలు, ఆడిటోరియంలు, పార్కులు మరియు ప్రభుత్వ భవనాలను యోగా వేదికలుగా గుర్తించాలి.యోగా అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి.గత ఏడాది నమోదైన రికార్డును అధిగమించేలా ప్రజలను ప్రోత్సహించి భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేపట్టాలి. యోగాను సంవత్సరం పొడవునా కొనసాగించేలా ప్రజల్లో అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించాలి.500 మంది పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలి.రాక్ గార్డెన్స్, కొండారెడ్డి బురుజు వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మెగా మాస్ యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కామేశ్వర ప్రసాద్, సెట్కూర్ సీఈఓ డా. వేణుగోపాల్ మరియు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి పిలుపునిచ్చారు.

# మహిళలకు రాజకీయాలు అవసరమా అనే వైసీపీ గొడ్డలి పార్టీ వాళ్లకి బుద్ది చెప్పే రోజులు వచ్చాయి.

**భవిష్యత్ తరాలకు గుర్తుండేలా మహిళలకు నారా లోకేష్ 33శాతం రిజర్వేషన్ ప్రకటన.**




**శ్రీశైలం . మే 30 . (నంది పత్రిక ):**తెలుగుదేశం పార్టీ మహానాడు ఇటీవల గొప్ప కనులపండువగా జరుపుకున్నామని, చరిత్రలోనే భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా, ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ 2026 మహానాడు వేదిక ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించడం గొప్పదని, ఇది మరువలేని సంఘటనగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరంను ప్రారంభించి మీడియా సమావేశంలో అన్నారు.ఎప్పుడు మహానాడు జరిగిన 5 లక్షల మంది కార్యకర్తలు పాల్గొనేవారని, ఈ మహానాడును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో డిజిటల్, హైబ్రిడ్ పద్ధతిలో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి నిర్వహించగా 17 లక్షల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నమోదు చేసుకొని హాజరై ప్రపంచ రికార్డ్ సృష్టించారని. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ మహిళలకు ఈ మహానాడు వేదిక ద్వారా 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని ప్రకటించడం మహిళా లోకం తరతరాలుగా గుర్తుండే సంఘటన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కొందరు వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు మహిళలకు రాజకీయాలు ఎందుకు అంటున్నారని, వారికీ బుద్ధి వచ్చేలా, మహిళలు కేవలం ఓట్ల కోసం కాకుండా, నాయకత్వంగా రానించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించారన్నారు.ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్ టీ ఆర్ మహిళల కోసం టీడీపీని స్థాపించానన్నారని, మొట్టమొదట తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నెలకొల్పి ఎన్ టీ ఆర్ మహిళల ఉన్నత చదువులకు బాట వేశారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక పురోగతికి పొదుపు ఉద్యమం చేపట్టి రాష్ట్రంలో 12 లక్షల డ్వాక్రా సంఘాలు, కోటి మందికి పైగా సభ్యులతో, డ్వాక్రా రుణాలు, వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి దేశంలోనే డ్వాక్రా సంఘాల్లో ఆదర్శ రాష్ట్రంగా సీఎం చంద్రబాబు నిలిపారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళా చదువు కుటుంబ ఆర్థికాభివృద్ధికి ధోహధ పడితే, మహిళలకు రాజకీయ నాయకత్వం అప్పగిస్తే మహిళా శక్తి చూపి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని మంత్రి నారా లోకేష్ ఉద్దేశ్యమని, మహిళల గౌరవాన్ని పెంపోందించేలా ఈ టీడీపీ మహానాడు నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాత ఎన్ టీ ఆర్, తండ్రి చంద్రబాబు ఆదర్శ బాటలో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటన చేసి మహిళా పక్షపతిగా నిలిచారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# బేతంచర్ల మద్దిలేటి స్వామి ఆలయానికి భారీ విరాళం

**బేతంచర్ల ప్రతినిధి. మే 30 . (నంది పత్రిక ):**రంగాపురం శ్రీ లక్ష్మీ మద్దిలేటి స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆళ్లగడ్డ మండలం బాచాపురం గ్రామానికి చెందిన గజ్జల మధుమోహన్ రెడ్డి దంపతులు రూ.1.40 లక్షల విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు తెలిపారు.దాతలు దేవస్థానం కార్యా లయంలో అధికారులను కలిసి ఈ మొత్తాన్ని అందజేశారు. విరాళం ఇచ్చిన దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి, శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.



# గాలివాన బీభత్సం

## నేలకొరిగిన ట్రాన్స్ ఫార్మర్లు,







**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 30:** నల్లమల అడవి ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాలలో శనివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. రోహిణి కార్తె లో వేసవితాపంతో ఉడికెక్కిపోయిన ప్రజలకు శనివారం తెల్ల వారు జామున కురిసిన వర్షం కారణంగా ప్రజలు వేసవి తాపం నుండి సేద తీరారు. అయితే శనివారం మధ్యాహ్నం సోమయాజుల పల్లె, ఈర్నపాడు, కడమల కాలువ, వెంగల్ రెడ్డి పేట గ్రామాలలో, గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈర్నపాడు గ్రామంలో వడ్డే నరసింహుడు ఇంటి వద్ద వందేళ్ళ వయసు కలిగిన వేప చెట్టు గాలివాన కారణంగా కూలిపోయింది. అయితే ఈ సంఘటనతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఇదే గ్రామంలో పోలేరమ్మ గుడి వెనుక, మినీ ట్రాన్స్ఫారం తో పాటు ఓ విద్యుత్ స్తంభం కూలిపోయింది. వెంగల్ రెడ్డి పేట గ్రామ పరిసరాల్లో అగ్రికల్చర్ కు సంబంధించిన ట్రాన్స్ఫారం కూలిపోయింది. కడమలకాలువ గ్రామంలో ని పొలాల్లో 9 విద్యుత్ స్తంభాలు వాలిపోయాయి. పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో పాటు, విద్యుత్ వైర్లు కూడా పొలాల్లోనే తెగిపోయాయి. వర్షం భారీగా పడటంతో పొలాల్లో నీళ్లు నిలిచిపోవడం తోపాటు, విద్యుత్ వైర్లు పొలాల్లో పడిపోయాయి. విద్యుత్ వైర్లు పొలాల్లో పడిపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈర్నపాడు గ్రామంలో విద్యుత్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంలో తలమునకాలవుతూ ఉన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో పొడిచిన వర్షాల కారణంగా, నంద్యాల నుండి11 కె.వి లైను ద్వారా బండి ఆత్మకూరుకు వచ్చే లైను లో అంతరాయం ఏర్పడింది.

ట్రాన్స్కో సిబ్బంది అంతరాయానికి గురి గల కారణాలపై అన్వేషణ ప్రారంభించారు. ఆత్మకూరు 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ నుండి బండి ఆత్మకూరుకు విద్యుత్ సరఫరాను శనివారం సాయంత్రం పునరుద్ధరించే చర్యలు చేపట్టారు . గాలివాన బీభత్సం కారణంగా వ్యవసాయ రంగం రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. లెక్కలే నన్ని విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పోవడంతో వాటిని పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. విద్యుత్ ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి, విద్యుత్ సిబ్బంది పరిస్థితిని సమీక్షిస్తున్నారు.







# శ్రీపతిరావుపేటలో "శక్తి యాప్"

## అవేర్నెస్ ప్రోగ్రాం

### శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహ్మద్ మరియు డబ్ల్యూ హెచ్ జి. సుప్రియ



**నంది పత్రిక ఆత్మకూరు...** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఉత్తర్వుల మేరకు శ్రీపతిరావుపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివలింగ స్వామి మరియు శ్రీపతిరావుపేట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఆత్మకూరు ఖురా పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామం శీబ్ంఎఅతీం లో చీ=+ూ ఉపాధి హామీ పథకం లో భాగంగా జరుగుచున్న కరువు పనికి వచ్చిన మహిళలకు మరియు అక్కడికి వచ్చిన వారికి " శక్తీ యాప్ " అవేర్నెస్ ప్రోగ్రాము లో భాగంగా మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ..ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్,ఖజూని ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ వాట్స్ అప్ లో పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ వాటి ద్వారా వారికీ జేరిగే ఆర్థిక నష్టాలను గురించి కూడా తెలిపి,వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అలాగే అవేర్నెస్ ప్రోగ్రాములో పాల్గొన్న అందరు వారి యొక్క ఆండ్రాయిడ్ మొబైల్స్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో ఎలా ఉపయోగించుకోవాలో తెలుపుతూ అవేర్నెస్ కలిపిస్తూ ప్రోగ్రాము చేయడం జరిగింది. స్కూళ్లకు కాలేజీలకు పిల్లలకు సెలవులు ఉన్న కారణంగా పిల్లలు బావులలో చెరువులలో ఈత కొట్టడానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా మీ, మీ ఇంట్లోని మగవారు వారి మోటార్ సైకిళ్లను నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేసే లాగా చెప్పమని చెప్తూ ఏదైనా అనుకోకుండా యాక్సిడెంట్లు జరిగితే తలకు దెబ్బలు తగలడం వల్లనే నూటికి 90 శాతం మంది చనిపోవడం జరుగుతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా తలకు హెల్మెట్ ధరించమని తెలపడమైనది. అదేవిధంగా అక్కడికి వచ్చిన మగవారు ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలుపుతూ అట్లా తాగి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు ఫైన్ లేదా జైలు శిక్ష ను కోర్టు వారు విధిస్తారు అని శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహ్మద్ మరియు డబ్ల్యూ హెచ్ జి. సుప్రియ తెలుపుతూ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.

# కార్మిక సంక్షేమమే సిఐటియు లక్ష్యం.



**బేతంచెర్ల మే 30 ( నందిపత్రిక ).** సంఘటిత, అసంఘటిత కార్మిక శ్రేయస్సు సంక్షేమమే సిఐటియు లక్ష్యం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఎస్ ఖాజాబాషా అన్నారు. సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బేతంచెర్ల బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు సిఐటియు ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణను వై. ఎల్లయ్య జెండా ఆవిష్కరణ శనివారం నాడు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడి ఇప్పటికి 56 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 57వ సంవత్సరంలో ప్రవేశించడం జరుగు తున్న దని వారన్నారు. దేశంలోని కార్మిక సంఘాలను ఐక్య పరచడంలో ఉద్యోగుల,కార్మికుల, కర్షకుల కోసం నిరంతరం పోరాటం చేసి ఫలితాలు సాధించడంలో ముందు భాగం లో నిలిచిందని వారన్నారు. దేశంలో మూడవసారి అధికారులకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులపై ఉక్కు పాదం మోపి, కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించి రక్తం ధారబోసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కేవలం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్రంలోని కోటాపై ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకు వేసి, దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో అమలు చేయని చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి చట్టాలు చేయడం సరైనది కాదని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి, సంఘటిత, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అర్హత గల వారిని అందరిని పార్లమెంట్ లో చట్టం చేసి కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్రంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేసేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమ పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ & సిఐటియు నాయకులు రామాంజనేయులు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎ.మద్దిలేటి, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగేంద్రమ్మ, మున్ని, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఎస్. గుల్జార్ బి, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ కే భాష, ఆటో తిరుమలేష్, పెద్దయ్య, సోమ నాయుడు, రాజు, షేక్షావలి, శ్రీనివాసులు, లోకేష్, మద్దిలేటి,వెంకటేశ్వర్లు సాంబార్ మధు, కోట్ల మధు తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్, ఇంటర్ ఫలితాలే భవిష్యత్ కెరీర్‌కు పునాది ...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**ప్రతిభావంతులైన పోలీసుల పిల్లలకు ఎస్పీ అభినందనలు.**

**ఇంటర్, టెన్త్ లలో 95 శాతం మెరిట్ సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులకు అభినందన పత్రాలు, బహుమతులు అందజేసిన ... ఎస్పీ.**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నిరంతరం కష్టపడి చదివితే విజయాలు సాధ్యం... విద్యార్థులకు ఎస్పీ సందేశం. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు కుటుంబాల విద్యార్థులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులను, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 20 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.వారి ప్రతిభను గుర్తిస్తూ అభినందన పత్రాలు మరియు ఫాస్ట్‌ట్రాక్ వాచ్‌లను బహుమతులుగా అందజేశారు.ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ... పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశలన్నారు.ఈ స్థాయిలో సాధించిన ఫలితాలే భవిష్యత్తులో ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్ సర్వీసెస్, ఉపాధ్యాయులుగా తదితర రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.కష్టపడి చదవడం, లక్ష్యసాధన కోసం నిరంతర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయానికి ప్రధాన కారణాలని తెలిపారు.టెన్త్, ఇంటర్ తర్వాత కూడా నిర్లక్ష్యం చేయకుండా ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు.విద్య ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని, ఉన్నత విద్యాభ్యాసంతో పాటు మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో రాణించి జిల్లా కు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.సివిల్, ఏఆర్, హోంగార్డు విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు, విద్యార్థినులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు జె. బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.




## ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందించిన ...

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఆర్చరీ క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పలు పతకాలు సాధించి కర్నూలు జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన కర్నూలు కేంద్రీయ విద్యాలయం కు చెందిన విద్యార్థినులు మాధురి (9వ తరగతి), మధూర (5వ తరగతి)లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం అభినందించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విద్యార్థినులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్న వయసులోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.మాధురి .... జిల్లా స్థాయిలో రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం, ప్రాంతీయ స్థాయిలో కాంస్య, రజత పతకాలు, జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం, దక్షిణాసియా స్థాయిలో స్వర్ణ, రజత పతకాలు, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించింది. మధూర .... దక్షిణాసియా మరియు అంతర్జాతీయ స్థాయిల్లో రజత పతకాలు సాధించి ప్రతిభ చాటింది.విద్యార్థినులకు శిక్షణ అందించిన కేవీఎస్ పాఠశాల క్రీడా శిక్షకులు ఎన్. వజ్ర రాజు సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే విద్యార్థినుల విజయాల్లో కీలక పాత్ర పోషించిన వారి తల్లిదండ్రులను అభినందించారు.మాధురి (9వ తరగతి), మధూర(5 వ తరగతి) ల తల్లి శ్రీమతి బి. మాధవి, కర్నూలు టౌన్ డీఎస్పీ కార్యాలయంలో మహిళా పోలీసు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. విధులతో పాటు పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం ప్రశంసనీయమని కర్నూలు ఎస్పీ తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఉన్నారు.

## డా.ఎస్. సావిత్రి సేవలు ఆనందనీయం..

**అడిషనల్ డిఎమ్ఇ,కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ.....**

**ఏపీ జి డి ఏ ఆధ్వర్యంలో గైనకాలజి విభాగాధిపతి పదవీ విరమణ వీడ్కోలు సభ...**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** డాక్టర్ ఎస్. సావిత్రి సేవలు అభినందనీయమని గైనకాలజీ విభాగము ఆస్పత్రిలో ముఖ్యమైన విభాగాల్లో ఒకటని విభాగాధిపతిగా ఎటువంటి సమస్యలు రానివ్వకుండా చక్కగా 35 సంవత్సరాల సర్వీస్ ను పూర్తిచేసుకున్నారని అడిషనల్ డిఎమ్ఇ,కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ ఆమెను కొనియాడారు.శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని ఓల్డ్ సిఎల్ జి భవనంలో ఏపీజిడిఏ అసోసియేషన్ అధ్యక్షులు డా. బ్రహ్మాజీ మాస్టర్ అధ్యక్షతన గైనకాలజీ విభాగాధిపతి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హాస్పిటల్ యందు గైనకాలజీ అన్నది ముఖ్య భాగమని చక్కగా నిర్వహించారని, ఎంతో ఒత్తిడి ఉండే విభాగమనీ అయినప్పటికీ చాలా స్మూత్ గా నిర్వహించారని అభినందించారు. ఏపీ జీడిఏ అధ్యక్షులు డా బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్. సావిత్రి మేడం సేవలను అభినందిస్తూ ప్రభుత్వ డాక్టర్లందరూ ఐడి కార్డులు తీసుకోవాలని త్వరలో ఎన్నికలు జరుగుతాయన్నారు. కొత్తగా సర్వీసులో చేరిన వారందరు సభ్యులు గా చేరాలని కోరారు. పదవీ విరమణ సన్మాన గ్రహీత డాక్టర్ సావిత్రి సోమశేఖర్ మాట్లాడుతూ గైనకాలజీ విభాగం ఎంతో క్లిష్టమైన కేసులను విజయవంతంగా పూర్తి చేసిందని తన విభాగం లోని ప్రతి ఒక్కరూ తనకి చక్కటి సహకారం అందించారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్. సావిత్రి, డా. సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రీజినల్ ఐ హాస్పిటల్ సూపరెండెంట్ డా. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. సిఎస్.కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరిచరణ్, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మి, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు డా . శ్రీనివాసులు, డా.మంజుల భాయి, డా. శ్రీనివాసులు, డా. రాంశివ నాయక్,ఏపీ జి డి ఏ కోశాధికారి డా. దమామ్ శ్రీనివాసులు,డా. అరుణ,డా. రేణుక, డా. బాల సారయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ మద్దులేటి స్వామి ఆలయ అభివృద్ధికి 1లక్ష 40 వేలు ఆర్థిక సహాయం అందజేత.

**బేతంచెర్ల మే 30 (నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన, ప్రముఖ వైష్ణవ క్షేత్రం, లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి, శనివారం నాడు నంద్యాల జిల్లా, ఆర్లగడ్డ మండలం, బాచాపురం గ్రామానికి చెందిన, గజ్జల మధు సూదన్ రెడ్డి, శ్రీ మద్దులేటి స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు, అనంతరం శ్రీ స్వామివారి ఆలయ అభివృద్ధికి ఒక లక్ష నలభై వేలు రూపాయలును విరాళము గా ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు కు అందజేశారు. ఆలయ వేద పండితులు శ్రీ స్వామి, అమ్మ వార్ల కృపకు పాత్రులు ఆగుదురని మధు సూదన్ రెడ్డికి తీర్థ ప్రసాదములు అందజేసి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో, అర్చక బృందం,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# నేర నియంత్రణే లక్ష్యం.

**ఆదివారం ఐపీఎల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలి...**

**గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించాలి.**

**విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలి.**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం .**

కర్నూలు నంది పత్రిక బ్యూరో..... నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని , ఆదివారం ఐపియల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలపాల పై గట్టి నిఘా ఉంచాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూ...గంజాయి, ఇతర మత్తు పదార్ధాల నిర్మూలనకు గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించేందుకు జిల్లాలో విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలన్నారు. గౌరవ ఏపీ డిజిపి ఆదేశాల మేరకు జూన్ 1 నుండి 30 వరకు ఆపరేషన్ దండాయన కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లైంగిక నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. లైంగిక నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో నిందితులుగా ఉన్న సెక్సువల్ అఫెండర్ల పై షీట్లు ఓపెన్ చేయాలన్నారు. వారికి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. గత ఏడాది కాలంలో శిక్ష పడిన నేరస్తుల వివరాలు సేకరించి వారిపై నిఘా కొనసాగించాలన్నారు. రౌడీషీటర్స్ కు మానిటరింగ్ చేయాలన్నారు. మిస్సింగ్ కేసులు, దొంగలించబడిన వాహనాలను గుర్తించేందుకు ఆర్ టి జి ఎస్ సీ సీటీవీ 360 అప్లికేషన్ ద్వారా వస్తున్న అలర్ట్‌లను ప్రతిరోజూ సమీక్షించాలన్నారు. సీసీటీవీ ఏపీ 360 అప్లికేషన్ ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్స్ పై వెంటనే స్పందించాలన్నారు.

10 లక్షల పైగా జరిగిన సైబర్ మోసాల పై ఎఫ్ ఐ ఆర్



లు నమోదు చేసి, వెంటనే దర్యాప్తులు చేపట్టాలన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి నుండి జరిమానాలు కోర్టుకు మాత్రమే చెల్లించేవిధంగా చూడాలన్నారు. ఈ విషయం లో ఎవరైనా అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక సంవత్సరం క్రితం బదిలీ అయిన పోలీసు సిబ్బందిని పాత పోలీసు స్టేషన్ లలో కొనసాగించకుండా వారికి కేటాయించిన పోలీసుస్టేషన్లలలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు నంది పత్రిక బ్యూరో....జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా మరియు విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (ఎన్‌కార్డ్ –కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించి మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...యువత దేశ భవిష్యత్తు అని, మాదక ద్రవ్యాల వ్యసనం వారి జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలు, నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..జిల్లాలో అనుమానాస్పద ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, మత్తు పదార్థాల సరఫరా గొలుసును గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని, అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు అధికారులకు సమాచారాన్ని అందించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేసి యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, నమోదైన కేసులు, అవగాహన కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పి హుస్సేన్ పీరా, డిటిసి శాంతకుమారి, డీఎంహెచ్వో డా. కామేశ్వర ప్రసాద్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డి ఈ ఓ సుధాకర్, అబ్కారీ శాఖ సూపరింటెండెంట్ సుధీర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిసిహెచ్ఎస్ డా. జాఫ్రుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా బ్లాక్ స్పాట్ ల వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి





**గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయండి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు నంది పత్రిక బ్యూరో....రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా బ్లాక్ స్పాట్ ల వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు ప్రతిపాదిత అంశానికి సంబంధించి మున్సిపల్, ఆర్&బి, ఏపీఎస్ఆర్టీసీ శాఖల అధికారులు కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించాలని గత సమావేశంలో చెప్పినప్పటికీ కూడా జాయింట్ ఇన్‌స్పెక్షన్ ఇంకా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచలింగాల టోల్గేట్ నుండి వెల్దుర్తి వరకు మరియు ఆదోని పట్టణం నూతన బైపాస్ రోడ్డు నుండి మంత్రాలయం వరకు గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద నివారణ చర్యలు త్వరితగతిన తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి (ఎన్‌హెచ్–167) పరిధిలో ఎమ్మిగనూరుమంత్రాలయం మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆరా తీశారు.. పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ కి వివరించారు. పిస్తా హౌస్ నుండి ఉలిందకొండ వరకు గుర్తించిన బ్లాక్ స్పాట్ లో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని గత సమావేశంలో చెప్పడం జరిగిందని ఎటువంటి చర్యలు తీసుకున్నారని కలెక్టర్ సంబంధిత నేషనల్ హైవే అనంతపురం అధికారిని ఆరా తీశారు.. గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో హై మాస్ లైట్లకు ప్రత్యామ్నాయంగా ప్రమాదకర ప్రాంతాల్లో డబుల్ ఆర్మ్ సోలార్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని నేషనల్ హైవే అనంతపురం అధికారి కలెక్టర్ కు వివరించారు. దీర్ఘకాలిక అభివృద్ధి పనుల కింద రూ.254 కోట్ల విలువైన ప్రాజెక్టుకు ఇప్పటికే ఒప్పందం పూర్తయిందని, ఈ ప్రాజెక్టులో సర్వీస్ రోడ్లు, వాహనాల అండర్‌పాస్‌లు డ్రైనేజ్ నిర్మాణాలు, సోలార్ లైటింగ్ వంటి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనంగా రూ.60 కోట్లతో మరో రహదారి అభివృద్ధి ప్రాజెక్టును కూడా మంజూరు చేశారని, ఈ ప్రాజెక్టు కింద కర్నూలు ఐటీసీ ఫ్లైఓవర్ నుంచి అమ్మకతాడు టోల్ ప్లాజా వరకు రహదారికి ఓవర్లే పనులు, రోడ్ స్టడ్స్ ఏర్పాటు, రహదారి మార్కింగ్ పనులు చేపట్టనున్నారని, సంబంధిత పనులను 2 నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అనంతపురం వారిని ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రయాణికులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందేలా ఎంట్రీ పాయింట్ల వద్ద దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే మహబూబ్ వారిని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ కాంప్లెక్స్ వరకు చేపట్టనున్న రోడ్ విస్తరణ పనులలో వేగం పెంచి వచ్చే నెలలో గణనీయమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. నగర అభివృద్ధి, ట్రాఫిక్ రద్దీ నివారణ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలన్నారు.ఉల్చాల జంక్షన్ అభివృద్ధికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్‌ల మార్పిడి పనులు పూర్తయ్యాయని, కేబుల్ లేయింగ్, విద్యుత్ సంబంధిత మిగిలిన పనులు పూర్తి అవ్వగానే వచ్చే నెల నాటికి ఉల్చాల జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగర సంగీకరణలో భాగంగా చేపట్టిన గుంతలు పూడ్చే పనులలో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జాతీయ రహదారుల వెంట అనధికార ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించడం, అవసరమైన చోట జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయడం, రోడ్డు మార్కింగ్‌లు పూర్తి చేయడం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ నేపథ్యంలో అన్ని ఇంజినీరింగ్ శాఖల అధికారులు, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖలతో కలిసి ప్రత్యేక జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించాలని కలెక్టర్ డిటిసి నీ ఆదేశించారు. తనిఖీల అనంతరం ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్‌లు, రోడ్డు భద్రతా సూచికల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర నివేదిక



సమర్పించాలని కలెక్టర్ డిటిసి ని ఆదేశించారు.ఎన్‌హెచ్–44 ఈనాడు కార్యాలయం నుండి మిస్టర్ ఇడ్లీ వరకు సర్వీస్ రోడ్లపై ఉన్న ఆక్రమణల తొలగింపుకు సంబంధించి మున్సిపల్ శాఖ, జాతీయ రహదారుల అధికారులు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన (జాయింట్ ఇన్‌స్పెక్షన్) నిర్వహించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలకు కనీసం 500 మీటర్ల ముందుగానే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డి టీ సీ ని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో

రహదారుల ఇరువైపులా పెరిగిన చెట్లు, బ్లైండ్ కర్వ్ వద్ద ఉన్న పొదలను క్లీన్ చేయకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని వెంటనే శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న సర్కిల్ వద్ద ప్రమాదాలు జరుగకుండా స్పీడ్ బ్రేకర్ లు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వీస్ రోడ్ నుండి హైవే రోడ్డు మీదకి ఎక్కే సమయంలో వాహనదారులు ఎక్కువ స్పీడ్ లో వస్తున్నారని తద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని, హైవే రోడ్డు మీదికి ఎక్కే ముందు వాహనం యొక్క వేగం నియంత్రించడానికి చిన్న చిన్న స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కి సంబంధించి బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాల్సిన కేసులు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు .సమావేశంలో అదనపు ఎస్పి హుస్సేన్ పీరా, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి, డిటిసి శాంతకుమారి, పంచాయతీ రాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, డీఎంహెచ్వో డా. కామేశ్వర ప్రసాద్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు పరిశీలనలో బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండండి

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని**





కోవెలకుంట్ల మే 30నందిపత్రిక ఓటరు పత్రాలను పరిశీలించేందుకు ఎన్నికల కమిషన్ నియమించిన అధికారులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు వారు అడిగిన పత్రాలు మన ఓటరు సమర్పించేలా బూత్ లెవెల్ ఎజెంట్లు ఓటరు కు అవగాహన కల్పించాలని వైసీపీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి సూచించారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని వి ఆర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆయన ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్బంగా మాజీ శాసన సభ్యులు బి ఎల్ ఏ ఓటు తనిఖీ అధికారులకు ఇవ్వవల్సిన పత్రాల పై పలు సూచనలు చేశారు.సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,వైఎస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి ,నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి,జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి ,బూత్ కమిటీ కన్వీనర్లు,మండల కన్వీనర్లు,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.

**పొగాకు మాయాజాలానికి యువత దూరంగా ఉండాలి.**

వెలుగోడు, మే 30 (నంది పత్రిక):స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీవి హెచ్ఏ,సహకారంతో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం–2026ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగోడు పట్టణంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించి పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథులుగా హాజరైన మిడ్‌వెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ సి. కీర్తన, పంచాయతీ కార్యదర్శి జగదీష్, ఈ ఏడాది ప్రపంచ పొగకు వ్యతిరేక దినోత్సవం “ఆకర్షణను బహిర్గతం చేయడం నికోటిన్ మరియు పొగకు వ్యసనాన్ని ఎదుర్కోవడం“ అనే నినాదం చేస్తూ. ముఖ్యంగా యువత, కౌమార దశలోని పిల్లలను లక్ష్యంగా చేసుకుని పొగాకు కంపెనీలు చేపడుతున్న ప్రచార వ్యూహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆకర్షణీయమైన ప్యాకెట్లు, రుచులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా యువతను నికోటిన్ ఉత్పత్తుల వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ మోసపూరిత ప్రచారాలను వాటి నుండి దూరంగా ఉండాల్సిన అవసరం ఉంది. పొగాకు, గుట్కా, సిగరెట్లు, ఈ–సిగరెట్లు వంటి ఉత్పత్తులు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి, ముఖ్యంగా చిన్న వయస్సులోనే అలవాటు పడితే భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.భారతదేశంలో పొగాకు వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణకు అమలు చేస్తోందని, విద్యా సంస్థలను పొగాకు రహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకొని పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండాలని. అనంతరం సభ్యులు, మహిళలు, యువతతో కలిసి గ్రామ ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో “పొగాకు నో చెప్పండి ఆరోగ్యానికి అవును చెప్పండి“ అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మి, కె. ఖాదర్ వలీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ జుబేదా, గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





# బాలాయు పల్లెలో బడి పండుగ కార్యక్రమం

కాశినాయన మే 30 (నంది పత్రిక ):కాశినాయన మండలం బాలాయపల్లె గ్రామంలో విద్యాశాఖాధికారి–1 మహమ్మద్ షఫీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి ఆధ్వర్యంలో శనివారం “బడి పండగ“ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న వివిధ సౌకర్యాలు, ప్రాధాన్యత గురించి ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాధాన్యతను, వసతులను వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే వారి బంగారు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని విద్యాశాఖాధికారులు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి గారు మాట్లాడుతూ... మీ పిల్లలకు చదువు రాకపోతే మమ్మల్ని ప్రశ్నించవచ్చన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి మాట్లాడుతూ... “పేదవాడి బ్రహ్మాస్త్రం విద్య“ అన్నారు. ఒత్తిడి లేని విద్య కావాలంటే మీ పిల్లల్ని కచ్చితంగా ప్రభుత్వ బడిలోనే చేర్పించాలన్నారు. మన ఊరి బడిని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి మొహినుద్దీన్, అంగన్వాడి కార్యకర్తలు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న పొగాకు బాధితులు

**- అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం**

**- యువతలో పెరుగుతున్న వ్యసనం**

**డా. ఎం. చిరంజీవి రెడ్డి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఒక చిన్న సరదా మన ప్రాణాలకు హాని చేస్తుందని మీకు తెలుసా. అవును నిత్యం స్నేహితులతో సరదాగా చేసుకునే అలవాట్లు ప్రాణాలు తీసేవరకు వెళ్తుంది. పోగాకు, గుట్కాలతో సరదా క్యాన్సర్లు సోకే వరకు వెళ్తుంది. ముఖ్యంగా రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో పోగాకును ఎక్కువగా పండిస్తారు. దీంతో అక్కడ పోగాకు వాడకంతో పాటు వాటి నుండి వచ్చే కాలుష్యానికి గురువుతున్నారు. దీంతో ఊరితిత్తులు, నోటి క్యాన్సర్లు ఎక్కువగా చూస్తున్నాం. మారుతున్న జీవశైలిలో భాగంగా యువత ఎక్కువగా పోగాకు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. మెట్రో నగరాల్లో ఉన్న పోకడలు కూడా ఇప్పుడు మన కర్నూలు పట్టణంలో కనిస్తున్నాయి. చిన్న వయసులోనే పోగాకు పదార్థాలను సేవిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. భారతదేశంలోనే దాదాపు 13.5 లక్షల మంది మరణిస్తున్నారు. అంటే రోజుకు 3,700 మందికిపైగా పొగాకు బారిన పడుతున్నారు. ఒక్క సిగరెట్‌లోనే 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి. వాటిలో కనీసం 70 రసాయనాలు నేరుగా క్యాన్సర్‌కు కారణమవుతాయి. పొగ తాగే వారు బలహీన మనస్తత్వం ఉన్నవారు కాదు నికోటిన్ అనే మత్తు పదార్థానికి వైద్యపరంగా బానిసలవుతున్నారు.ఊపిరితిత్తులపై పొగాకు ప్రభావం సీఓపీడీ పొగతాగడం వల్ల ఊపిరితిత్తులలోని సూక్ష్మ గాలితిత్తులు శాశ్వతంగా దెబ్బతింటాయి. మొదట్లో ఇది సాధారణ దగ్గులా కనిపిస్తుంది. తరువాత ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, ఆక్సిజన్‌పై ఆధారపడే పరిస్థితి, ఒక వాక్యం కూడా పూర్తిగా మాట్లాడలేని దశకు తీసుకెళ్తుంది. దీనికి పూర్తిస్థాయి చికిత్స లేదు. భారతదేశంలో సీఓపీడీ బాధితుల్లో 80 శాతం మందికి పైగా పొగాకు వినియోగదారులే. ఊపిరితిత్తుల క్యాన్సర్ లంగ్ క్యాన్సర్ కేసుల్లో దాదాపు 85 శాతం పొగతాగడమే ప్రధాన కారణం. మొదటి దశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. దగ్గు, రక్తంతో కఫం, ఛాతినొప్పి వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి శరీరమంతా వ్యాపించి ఉండే అవకాశం ఎక్కువ. భారతదేశంలో ప్రతి సంవత్సరం 70 వేలకుపైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. అదనంగా క్రానిక్ బ్రాంకైటిస్, తరచూ ఇన్‌ఫెక్షన్లు, ఆస్తమా తీవ్రత పెరగడం, పరోక్ష ధూమపానం వల్ల పిల్లల్లో ఊపిరితిత్తుల నష్టం వంటి సమస్యలు వస్తాయి.గుండెపై పొగాకు దాడి

ప్రతి సిగరెట్ తాగిన కొద్ది సెకన్లలోనే రక్తనాళాలు సంకోచిస్తాయి. దీర్ఘకాలంగా పొగతాగడం వల్ల రక్తనాళాల గోడలు దెబ్బతిని కొవ్వు పేరుకుపోతుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. పొగతాగే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు. అంతేకాదు, పొగతాగని వారికంటే దాదాపు 10 ఏళ్లు ముందుగానే గుండెజబ్బులు వస్తాయి. స్ట్రోక్ ప్రమాదం కూడా రెండింతలు. కొన్ని సందర్భాల్లో కాళ్లకు రక్తప్రసరణ ఆగి అవయవాలను తొలగించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది.

**పొగలో దాగి ఉన్న విష రసాయనాలు**

**పొగాకు పొగలో ప్రమాదకరమైన విషపదార్థాలు ఉంటాయి.** బెంజీన్ లుకేమియాకు కారణం c ఫార్మాల్డిహైడ్ ముక్కు, గొంతు క్యాన్సర్లకు కారణం c పొలోనియం-210 రేడియోధార్మిక పదార్థం, ఊపిరితిత్తుల్లో పేరుకుపోతుంది c ఆర్సెనిక్, క్యాడ్మియం కిడ్నీలు, ఎముకలు మరియు ఇతర అవయవాలను దెబ్బతీస్తాయి c కార్బన్ మోనాక్సైడ్ గుండె, మెదడుకు ఆక్సిజన్ అందకుండా చేస్తుంది పరోక్ష ధూమపానం కూడా అంతే ప్రమాదకరం. పొగతాగని కుటుంబ సభ్యులు, చిన్నారులు కూడా దీనివల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు



గురవుతారు.

**మానేయడం ఎందుకు కష్టంగా అనిపిస్తుంది?**నికోటిన్ మెదడుకు కేవలం 10 సెకన్లలో చేరి డోపమైన్ విడుదల చేస్తుంది. కాలక్రమేణా మెదడు సహజంగా డోపమైన్ ఉత్పత్తి చేయడం తగ్గిస్తుంది. ఫలితంగా సాధారణంగా ఉండాలన్నా నికోటిన్ అవసరమయ్యే పరిస్థితి వస్తుంది.పొగతాగడం మానేసిన తర్వాత మొదటి 35 రోజులు అత్యంత కష్టమైనవి. ఈ సమయంలో: తీవ్రమైన కోరికలు c ఆందోళన, చిరాకు c ఏకాగ్రత లోపం c నిద్రలేమి c టీ, ఒత్తిడి, స్నేహితుల వాతావరణం వంటి అలవాట్లు మళ్లీ పొగతాగాలనే కోరిక కలిగిస్తాయి.

## రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా వంగాల నాగేశ్వర్ రెడ్డి నియామకం.

**అబ్దుల్లాపురంలో ఘన సత్కారం.**



**వెలుగోడు, మే 30 నంది పత్రిక:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా నియమితులైన వెలుగోడు మాజీ సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి కి అబ్దుల్లాపురం గ్రామంలో ఆయన స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన సత్కారం చేశారు. శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా వంగాల నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పార్టీ ఆదేశల ప్రకారం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు.అలాగే శ్రీశైలం నాయకులు,శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శిల్పా కార్తీక్ రెడ్డి, లకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మద్దెల రాఘవేంద్ర రెడ్డి , అబ్దుల్లాపురం గ్రామ వైసిపి అధ్యక్షుడు ఈడిగే నాగశేషులు గౌడ్ , పోరెడ్డి చిన్నస్వామి రెడ్డి , మాజీ సచివాలయ కన్వీనర్ ఫక్రుద్దీన్ భాష , మద్దెల విజయవర్ధన్ రెడ్డి , గని వెంకట్రాం రెడ్డి , అంబాల ప్రభాకర్ రెడ్డి తో పాటు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు - అనారోగ్యానికి మార్గాలు.

**డిప్యూటీ కమిషనర్ అమరయ్య.**





**తిరుపతి బ్యూరో చీఫ్ మే 30 నంది పత్రిక** మురుగునీటి కాలువల్లో వేసే వ్యర్థాల వలన ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ప్రజలకు సూచించారు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అన్నారావు కూడలి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజి కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని శనివారం ఉదయం తొలగించారు. కాలువల్లో చెత్త వేయడం వలన కలిగే అనర్థాలపై డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిబ్బంది కలసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో చెత్త చెదారం వేయడం వలన అవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో ఇరుక్కుపోయి కుళ్ళిపోతున్నాయని తెలిపారు. అలాగే మురుగునీరు సజావుగా వెళ్ళక రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. అలాగే దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు మీ ఇల్లు, కార్యాలయాల వద్ద ఏర్పడిన చెత్త ను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు గా విభజించి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. అంతే తప్ప కవర్లలో కట్టి కాలువల్లో, కూడళ్ళలో వేయవద్దని తెలిపారు. నగరపాలక అధికారులకు, సిబ్బందికి సహకరించి స్వచ్ఛ తిరుపతి సాధనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, వాగులను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విభాగం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలి





**జిల్లా అభివృద్ధికి వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, పశుసంవర్ధక రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలి**

**డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డీఎల్ఆర్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జిల్లాలో రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ఐజఙఙ) మరియు డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రుణాల మంజూరులో సిబిల్ స్కోర్‌ను ఒక ప్రమాణంగా పరిగణించినప్పటికీ, అర్హులైన రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి లబ్ధిదారులు రుణాల కోసం తిరస్కరణకు గురికాకుండా బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి కిసాన్ క్రెడిట్ కార్డుల ఆధారంగా రైతులకు అందిస్తున్న రుణాల విషయంలో, భూ యజమానులు రుణాలు పొందకపోతే అదే భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. ఇందుకు అవసరమైన అర్హుల జాబితాను సంబంధిత శాఖల ద్వారా బ్యాంకులకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా రుణాల విషయంలో బ్యాంకులు ఆలస్యం చేయకుండా, నిబంధనల మేరకు రూ.7.50 లక్షల వరకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అలాగే విదేశీ విద్య లేదా ఉన్నత విద్య కోసం అధిక మొత్తంలో రుణాలు అవసరమైన విద్యార్థులకు, వారికి చెందిన ఆస్తులను తనఖాగా స్వీకరించి రూ.50 లక్షల వరకు విద్యా రుణాలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. అవసరమైతే సంబంధిత ప్రభుత్వ అనుమతుల కోసం పై అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొన్ని బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నాయని, అటువంటి బ్యాంకులు వెంటనే తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి బ్యాంకులు విస్తృతంగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా పశువుల పెంపకం చేపట్టే లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇప్పటికే ఉన్న పశువుల ఆధారంగా పదేపదే రుణాలు పొందే పరిస్థితులకు అవకాశం కల్పించరాదన్నారు. కర్నూలు జిల్లా పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో రాష్ట్రంలో అగ్రగామిగా ఉందని, కోడి మాంసం ఉత్పత్తిలో కూడా అత్యుత్తమ స్థాయిలో ఉందని పేర్కొన్నారు. ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి బ్యాంకులు పశుసంవర్ధక రంగానికి మరింత మద్దతు అందించాలని కోరారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని, తద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల బ్యాంకులు అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించి వ్యవసాయం, స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తదితర రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలని కోరారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, టిడ్కో గృహాల రుణాలు తదితర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత గడువులో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కోరారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్ మాట్లాడుతూ... స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను వెల్లడించారు. ముఖ్యంగా వ్యవసాయ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని కోరారు.ఈ సమావేశానికి ఆర్బిఐ లీడ్ డిస్టిక్ ఆఫీసర్ ఎలమందారెడ్డి , కెనరా బ్యాంక్ కర్నూలు రీజియన్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్ , ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్ర నాథ్ , డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి డి.ఎస్.ఓ రాజా రఘువీర్, ఫిషరీస్ డిడి రంగనాథ రావు , ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు , మెప్మా పిడి శ్రీనివాసులు ,ఇండస్ట్రీస్ డిడి జవహర్ బాబు , హార్టికల్చర్ ఏడి రాజా కృష్ణారెడ్డి , ఏడి అగ్రికల్చర్ రాజశేఖర్, అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## త్యాగమంటే తన్నుతాను సమర్పించుకోవడం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**

**భక్తిశ్రద్దలతో తితిదే ధార్మిక కార్యక్రమాలు**



**కర్నూలు ప్రతినిధి. మే 30 . (నంది పత్రిక ):**శిబి చక్రవర్తి ఒక పావురాన్ని కాపాడటానికి తన శరీర మాంసాన్నే తూకంలో పెట్టినట్లే, నిజమైన త్యాగి తనకంటే ధర్మాన్ని, ప్రజాహితాన్ని, భూతదయను, ప్రేమను గొప్పగా భావిస్తాడని పరుల రక్షణ కోసం తన స్వార్థాన్ని, తన సుఖాన్ని, అవసరమైతే తన శరీరాన్నికూడా అర్పించగల మహోన్నతమైన భావమే నిజమైన త్యాగమని, శిబి చక్రవర్తి, రంతిదేవుడు, బలిచక్రవర్తి మొదలైనవారు నిజమైన త్యాగధనులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సి.బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరయ్యస్వామి సర్వజ్యోతి పీఠం పీఠాధిపతి వి. రాజారత్నం, శ్రీకృష్ణ మందిరం అర్చకులు ఆవుల తిక్కన్న, జి. సోమప్ప, వై. వేంకటేశ్వర్లు, వై. శోభన్ బాబు, వై. శేఖర్, ఎ. దస్తగిరి, వై. గోపాల్, తపాల వెంకటేశ్, జె. సుంకన్న, డి. పరశురాముడు, డి. మల్లేశ్, బి. శ్రీనివాసులు, భజన మాష్టరు అల్లీసాబ్, ఎ. చిన్నబసన్న, ఎ. పెద్దబసన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం



**నంద్యాల ప్రతినిధి. మే 30 . (నంది పత్రిక ):**స్థానిక కేసీ కెనాల్ కాంపౌండ్ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో సీనియర్ ప్రొఫెషనల్ శిక్షణ కార్యక్రమము మొదటిరోజు ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెండ్రీ డు నాట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ జిల్లా కో ఆప్టేడ్ నెంబర్ మరియు ఫస్ట్ ఎయిడ్ కోఆర్డినేటర్ నాగ సురేంద్ర, పద్మావతి మహిళ వైద్య యూనివర్సిటీ తిరుపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ శిక్షకులుగా హాజరవగా, చిత్తూరు డిస్టిక్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ చిరంజీవి ఈ శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో దాదాపుగా ప్రతి ఫ్యాక్టరీలో పనిచేసే వారందరికీ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ సీనియర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఆ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగతంగా స్టోరేజ్ సెంటర్లో శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగిందన్నారు.ఫస్ట్ ఎయిడ్ ప్రోగ్రాం కన్వీనర్ నాగ సురేంద్ర మాట్లాడుతూ రెడ్క్రాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు కర్మాగారంలో పని చేసే వారికి అలాగే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉపయోగపడే వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేషనల్ హెడ్ క్వార్టర్స్ వారి నియమ నిబంధనలు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఒకరోజు ఒక్క అంశంపై శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.ప్రతి ఒక్కరికి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ నేర్పించుటలో భాగముగా జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కళాశాలలో పాఠశాలల్లో యువకులకు యూత్ క్లబ్బులలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ అవసరమైన వారు రెడ్ క్రాస్ ను సంప్రదించినచో ఉచితంగా శిక్షణను అందిస్తామని తెలియజేశారు.



# సాదుకొట్టం వాసికి పీహెచ్‌డీ పట్టా

## హైదరాబాద్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి (19111948)' అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధన



**బనగానపల్లె మే 30నందిపత్రిక** బనగానపల్లె మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన కూరాకుల వేణుగోపాల్ ఉన్నత విద్యలో మరో మైలురాయిని అధిరోహించారు. హైదరాబాదులోని ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా ప్రదానం చేయబడింది. సాధారణ గ్రామీణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కృషి, పట్టుదలతో ఉన్నత విద్యలో విశిష్ట స్థాయిని చేరుకోవడం పలువురికి ఆదర్శంగా నిలిచిందని స్థానికులు పేర్కొంటున్నారు.వేణుగోపాల్ “ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఇన్ హైదరాబాద్ స్టేట్ (19111948)” అనే అంశంపై సమగ్ర పరిశోధన నిర్వహించి డాక్టరేట్‌ను సాధించారు. హైదరాబాద్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక మార్పులు, సామాజిక ప్రభావాలు తదితర అంశాలను విశ్లేషిస్తూ చేసిన ఈ పరిశోధనకు అకడమిక్ వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ శ్రీనివాసరావు వడ్డాణం పర్యవేక్షకులుగా వ్యవహరించారు. కూరాకుల వేణుగోపాల్ తన ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత విద్యను బనగానపల్లెలోని నెహ్రూ హైస్కూల్‌లో అభ్యసించారు. అనంతరం డోన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు. ఉన్నత విద్యపై ఆసక్తితో తదుపరి ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో), హైదరాబాద్ కేంద్రం ద్వారా పీజీ పూర్తి చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పరిశోధన కొనసాగించి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. వేణుగోపాల్ తల్లిదండ్రులు కూరాకుల వెంకటేశ్వర్లు, సతీమణి కూరాకుల రామలక్ష్మమ్మ. కుటుంబ సభ్యుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, స్నేహితుల మద్దతుతో తన విద్యా ప్రయాణం విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా లక్ష్యసాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. వేణుగోపాల్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు, విద్యావేత్తలు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సాధుకొట్టం గ్రామానికి ఈ ఘనత గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన విద్యా ప్రయాణంలో నిరంతరం ప్రోత్సహించి, సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు మరియు శ్రేయోభిలాషులందరికీ కూరాకుల వేణుగోపాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన హౌసింగ్ పీడీ, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సేవలు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డి.మహదేవ రావు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.చిరంజీవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డి.మహదేవ రావు లు రేపు పదవీ విరమణ పొందనున్న సందర్భంగా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో టి. చిరంజీవి, డి.మహదేవ రావు లు నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధానంతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు.. హౌసింగ్, ఆయుష్ శాఖల ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ, గృహ నిర్మాణ కార్యక్రమాల విజయవంతమైన అమలులో వారు విశేష కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవలో పనిచేసిన వారి అనుభవం, పరిపాలనా నైపుణ్యం సహోద్యోగులకు ఆదర్శప్రాయమన్నారు. ఉద్యోగ జీవితంలో సాధించిన విజయాలు, ప్రజా సేవ పట్ల చూపిన అంకితభావం పదవీ విరమణ అనంతరం కూడా అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం టి.చిరంజీవికి, డి.మహదేవ రావు లకు శాలువా కప్పి కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి ఆరోగ్యకరమైన, ఆనందకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అనంతరం ఆయా శాఖల అధికారులు సునయన ఆడిటోరియంలో సంబంధిత అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, సెట్కుర్ సీఈవో వేణుగోపాల్, ఉపాధి కల్పనాధికారి దీప్తి, డ్వామా ఏపీడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొట్టకొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోండి బీజేపీ నాయకులు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండలం పొన్నకల్ గ్రామంలో గత వారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు కురువ వెంకటేష్ గడ్డివాములకు నిప్పంటించిన ఘటన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని బీజేపీ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ,ఆదోని ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కి వినతిపత్రం అందజేశారు.ఈ ఘటనపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు న్యాయం చేస్తామని, దుండగులపై త్వరితగతిన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ ,రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళి నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి , ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ , మల్లేష్ నాయుడు పాల్గొన్నారు.



# జిల్లాలో మాతా, శిశు మరణాలు సంపూర్ణ నిర్మూలనే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ మే 30, నంది పత్రిక** జిల్లాలో మాతృ మరియు శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మార్చి, ఏప్రిల్ 2026 నెలలకు సంబంధించిన జిల్లాలో నమోదైన మాతృ, శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, “జన్మనిస్తూ తల్లి మరణించకూడదు, జన్మిస్తూ శిశువు మరణించకూడదు” అనే ఉన్నత లక్ష్యంతో అధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మార్చి, ఏప్రిల్ నెలలో జిల్లాలో మాతృ మరణాలు లేవని, నాలుగు శిశు మరణాలు సంభవించినట్లు తెలిపారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాతా, శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిశు మరణాలు నమోదైన ఆసుపత్రుల వైద్యులతో కలిసి, ప్రతి ఘటనకు గల కారణాలను కమిటీ సభ్యులతో సమగ్రంగా విశ్లేషించారు. మరణాలకు దారితీసిన పరిస్థితులను గుర్తించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్న ఈ కాలంలో మాతృ మరియు శిశు మరణాలు జరగడం అత్యంత బాధాకరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణీలు గర్భధారణ ప్రారంభ దశ నుంచే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యులు సూచించిన మందులు మరియు పోషకాహారాన్ని సమయానికి తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రసూతి అనంతరం తల్లులకు తగిన వైద్య పర్యవేక్షణ, పోషకాహారం మరియు విశ్రాంతి కల్పించడం ద్వారా మాతృ మరణాలను పూర్తిగా నివారించగలమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు మరియు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమావేశంలో నాలుగు శిశు మరణాలకు సంబంధించిన కేసులను కమిటీ సమక్షంలో సంబంధిత వైద్యులు, సిబ్బందితో సమీక్షించారు. ప్రతి కేసుకు సంబంధించిన వైద్య పరిస్థితులు, చికిత్స విధానం, ఎదురైన సమస్యలను విశ్లేషించి, భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డీఐఓ దేవాసుదాలక్ష్మి, డీపీఎంఓ రత్న కిషోర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.ఎస్.ప్రసాద్, కమిటీ సభ్యులు డాక్టర్ కె.ప్రవీణ్ కుమార్, డాక్టర్ మాధవి కళ్యాణి, డాక్టర్ సాయి కిరణ్మై, డాక్టర్ బి.బి.కే రాజు, 104 కోఆర్డినేటర్ కృష్ణంరాజు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈఓ సుజాత, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో నిర్మాణం పూర్తి చేసిన అన్ని మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్లను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 30 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లా స్థాయి అమలు కమిటీ డి ల్ ఐ సి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ డి సి డి సి సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో నాబార్డ్ ఆధ్వర్యంలో 24 మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ల నిర్మాణాలకు మంజూరు లభించిందని తెలిపారు. వాటిలో ఇప్పటికే 14 గోడౌన్ల నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన 10 గోడౌన్లలో ఏడు గోడౌన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మూడు గోడౌన్లకు సంబంధించి వివిధ కారణాల వల్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికే పూర్తయిన గోడౌన్లలో ఏడు గోడౌన్లకు అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు, ఐదు గోడౌన్లకు విద్యుత్ కనెక్షన్ పనులు, ఒక గోడౌన్‌కు తాగునీటి సరఫరా పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ పెండింగ్ పనులను ఎన్ఆర్ఈజీఎస్ లేదా జెడ్పీ నిధుల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన 14 గోడౌన్లకు సంబంధించి వాడ్రా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గోడౌన్లు రైతులకు సమర్థవంతంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం నిర్వహించిన డిసిడిసి సమావేశంలో జిల్లా సహకార రంగంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్యాక్స్‌లలో కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తయి ప్రస్తుతం ఆన్లైన్ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు జరిగే లావాదేవీలను అదే రోజున పూర్తి చేసి నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. సొసైటీ ఉద్యోగులందరి వివరాలను హెచ్ఆర్ఎం మాడ్యూల్ డేటాబేస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఉద్యోగుల వివరాల నమోదు అనంతరం మాత్రమే హెచ్ఆర్ఎం మాడ్యూల్ ద్వారా జీతాల చెల్లింపులు చేపట్టబడతాయని పేర్కొన్నారు. జిల్లాలోని కౌలు రైతులందరికీ డిసిసిబి ద్వారా ప్యాక్స్‌ల సహకారంతో పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు సమయానుకూలంగా రుణ సదుపాయాలు అందించి వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశాలలో జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.హరి ప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి జయకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి డి.శ్రీనివాస్, డిసిసిబి సీఈవో సింహాచలం, ఎఫ్సీఐ ప్రతినిధి ఆనంద్, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రతినిధి దామోదర్, జిల్లా అగ్రికల్చర్ ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ కే.సునీల్ కుమార్, మార్కెటింగ్ డిఈఈ సిహెచ్.శ్రీరామారావు, మొగల్తూరు పాక్స్ సీఈవో కే.నాగరాజు, ఆచంట సీఈవో విష్ణు, విద్యుత్ శాఖ అధికారి, పాల్గొన్నారు.



# టంగుటూరు లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన

## గ్రామ ఎస్సీ కాలనిలో మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు అధికారులను ఆదేశించిన మంత్రి



**బనగానపల్లె, మే 30 నందిపత్రిక** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామ ఎస్సీ కాలనీలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల టంగుటూరు గ్రామ మహిళలు మంత్రిని కలిసి గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను వివరించారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మంత్రి స్వయంగా గ్రామానికి చేరుకుని ఎస్సీ కాలనీలోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలోని రహదారులు, డ్రైనేజీల పరిస్థితిని పరిశీలించిన మంత్రి, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జూన్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులకు సూచించిన మంత్రి, పనులు పూర్తయిన అనంతరం తానే స్వయంగా వచ్చి ప్రారంభోత్సవం నిర్వహిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తమ సమస్యలను విన్న మంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామానికి వచ్చి ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించడం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు నెల రోజుల వ్యవధిలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

## బడి పిలుస్తుంది కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి



**బనగానపల్లె, మే 30 నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలోని చంద్రబాబు నాయుడు నగర్‌లో శనివారం నిర్వహించిన 'బడి పిలుస్తుంది' కార్యక్రమంలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు. డి ఇ ఓ , ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికలందరూ సమీప ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రుచికరమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, డిజిటల్ తరగతులు, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడి పిలుస్తుంది' కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారికి విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద కుటుంబంలో ఉన్న బడిఈడు పిల్లలందరికీ ప్రయోజనం వర్తిస్తుందని తల్లిదండ్రులకు వివరించారు. మండల విద్యాశాఖ అధికారి పి. స్వరూప మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు కీలక భూమిక పోషిస్తున్నాయని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సహాధ్యక్షుడు కె. సత్యప్రకాశ్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్. ప్రతాప్, ఉపాధ్యాయులు అబ్దుల్ కలీం, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ప్రసన్నకుమార్, జగన్‌మోహన్ రెడ్డి, సీఆర్పీలు నాగచంద్రుడు, సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కుబడిగా మండల సమావేశం



**బనగానపల్లె మే 30నందిపత్రిక** బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. ఎంపీపీ మానస వీణ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశానికి హాజరైన అధికారులు వారివారి శాఖల పనితీరును క్లుప్తంగా వివరించారు.

# ఈసారి రుతుపవనాలకు ఎల్ నినో దెబ్బ: ఐఎండీ తాజా నివేదిక

దేశంలో 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను విడుదల చేసింది. ఈ ఏడాది కేరళ సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో 'సాధారణం కంటే తక్కువ' వర్షపాతం నమోదవుతుందని శనివారం వెల్లడించింది. దీనికి ఎల్ నినో ప్రభావమే ప్రధాన కారణమని, ఇది దాని విచిత్రమైన లక్షణమని ఐఎండీ డైరెక్టర్ నీతా కే గోపాల్ తెలిపారు.

ఆమె మాట్లాడుతూ, “వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రుతుపవనాల తీరు ఆశాజనకంగా లేదు. కేరళతో పాటు దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుంది“ అని వివరించారు. ముఖ్యంగా కేరళలో జూన్ నెలలోనూ వర్షపాతం తక్కువగానే ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జలధార-జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదు

**కాల్వలు, చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా పూడికతీత రెండు అడుగుల మేరకు చేయాలి**

**జలధార-జలహారతి గ్రామాల్లో అర్హత కలిగిన అన్ని పనులు గుర్తించి పనులు ప్రతిపాదించాలి**

**మంజూరై ఇంకా ప్రారంబించని పనులను వెంటనే ప్రారంభించాలి**

**జలధార-జలహారతి కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మే 30:నంది పత్రిక** జిల్లాలో జలధార- జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశమందిరంలో శనివారం జలధార- జలహారతిలో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలు, చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి, టి.నర్సాపురం మొత్తం తొమ్మిది మండలాలు మండలాలు వారీగా పనుల ప్రగతిపై జిల్లా కలెక్టరు సమీక్ష అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జలధార- జలహారతి కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టడంలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపిడిఓలు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులు నిబంధనల మేరకు పూర్తి అయ్యాయా లేదా అన్నది పరిశీలించకుండా, కేవలం 6 అంగుళాలు పూడికతీత పనులను కూడా పనులు పూర్తి అయినట్లుగా చూపిస్తున్నారన్నారు. కనీసం 2 అడుగుల మేర పూడికతీత తీస్తేనే వాటిలో నీటినిల్వ సామర్థ్యం గతం కన్నా పెరుగుతుందని, జలధార కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలన్నారు. జలధార- జలహారతి కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వం వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులలో తక్కువ స్థాయిలో పూడికతీత పనులు గుర్తించి వాటిల్లో నిబంధనలతో నిర్దేశించిన మేరకు పూడికతీసి తరవాతే మాత్రమే పనులు పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. కొన్ని మండలాలు లక్ష్యాలు సాధించుటలో వెనుకబడి ఉన్నారని, పద్ధతి మార్చుకోవాలని లేదంటే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జలధార- జలహారతి పనులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపిస్తే విజిలెన్స్ శాఖా ద్వారా తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. పనులు పూర్తయిన అనంతరం సంబంధిత డ్వామా, ఇరిగేషన్ సిబ్బంది, ఎంపిడిఓ లు ధృవీకరించి నివేదికలు పంపాలన్నారు. పనుల నాణ్యతలోపిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తానన్నారు. జిల్లాలో జలధార- జలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు జూన్ 15వ తేదీ నాటికి నూరుశాతం పనులను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను



ఆదేశించారు. జూన్ రెండవ వారం వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. పనులు ప్రారంభించక ముందు, పనులు పురోగతిలో ఉన్నప్పుడు, పూర్తి ఐన తరవాత ఫోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులలో ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో జలధార-జలహారతి కార్యక్రమంలో ద్వారా చేపట్టేందుకు అర్హత కలిగిన అన్నిపనులు గుర్తించి పనులను ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, అదనపు పిడి రాజశేఖర్, ఏపిడి ఆర్. విక్టర్, ఇరిగేషన్ ఈఈ గనిరాజు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీఓలు, ఏపీవో లు, తదితరులు పాల్గొన్నారు.

# రిక్షా కార్మికుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం బ్యూరోచీఫ్ మే 30 నంది పత్రిక** స్వచ్ఛంద్ర క్లీన్ స్వీప్ కార్యక్రమం అనంతరం టౌన్ రైల్వే స్టేషన్ ఎదురుగా రిక్షా స్టాండ్ వద్ద నిస్సాహాయతగా నిల్చొని ఉన్న రెడ్డి రాము, కొల్లిపాక పెద్దరాజు అనే రిక్షా కార్మికులను జిల్లా కలెక్టర్ గమనించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీకు పెన్షన్, ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతున్నాయా అని అడుగగా వారు సమాధానంగా తమకు ఎటువంటి జీవనాధారం లేదని, రిక్షా తొక్కలేక అవస్తలు పడుతున్నామని తెలిపారు. తమకు భార్య పిల్లలు లేరని ఒంటరిగా జీవిస్తున్నామని అన్నారు. సామాజిక పించను అందటం లేదని, ఆధార్ కార్డు తీసుకోలేదని సమాధానం ఇచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే ఆధార్ ఎన్రోల్ రిజిస్ట్రేషన్ చేసి ఆధార్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సెక్రెటరీ త్రినాధ్ ను ఆదేశాలు జారీ చేశారు. సామాజిక పెన్షన్ మంజూరు కొరకు దరఖాస్తు స్వీకరించవలసిందిగా వారికి సూచించారు. తాము నడుపుతున్న రిక్షాలను టూరిజం ఆకృతిలో తయారుచేసి అప్పగిస్తే వారికి మెరుగైన జీవనోపాధి కలుగుతుందని అన్నారు. త్వరగా వీరికి రిక్షాలను రిపేర్ చేయించి అప్పగించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, సాంఘిక సంఘసంస్కర్త చెరుకువాడ రంగసాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాంబాబు, రైల్వే ఆర్పిఎఫ్ అధికారి దస్తగిరి, రైల్వే సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థల శ్రీ విద్యావేదిక వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, భీమవరం టౌన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఎం.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన , డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్



**బద్వేల్ మే 30 (నంది పత్రిక):** బద్వేల్ పట్టణంలోని శనివారం పద్మావతి నర్సింగ్ హోమ్, సంజీవని, నిర్వాణ ఆస్పత్రులను డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్ తనిఖీలు నిర్వహించారు. ఎంతెంత ఫీజులు వసూలు చేస్తున్నారో, పట్టికలను పరిశీలించారు. మెడికల్ షాపుల బిల్లులను, కంప్యూటర్లను పరిశీలించి, తనిఖీలు నిర్వహించారు. వైద్య సిబ్బంది ఫీజులు ఎంతెంత వసూలు చేస్తున్నారో, రోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫీజులను చెల్లించడమే కాకుండా, రోగుల వద్ద ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని, రోగులను విడివిడిగా ప్రశ్నించారు. పట్టికలలో పొంది పరచిన ఫీజుల కన్నా ఎక్కువ వసూలు చేస్తున్నారా అని విచారించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, రోగుల వద్ద అధిక ఫీజులను వసూలు చేస్తే శాఖ పరమైన చర్యలను తీసుకుంటామన్నారు. ప్రభుత్వం వారి నిబంధనల ప్రకారం రిజిస్టర్ చేసుకొని, రోగులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి శరత్ చంద్ర ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, జనార్దన్ రావులు పాల్గొన్నారు.



# యమునా నది పుష్కరాలు - 2026 ప్రాముఖ్యత మరియు విశిష్టత



**పోరుమామిళ్ల, మే 30 (నంది పత్రిక):** భారతీయ సంస్కృతిలో నదులకు, ప్రకృతికి అత్యున్నత స్థానం ఉంది. నదులను కేవలం నీటి వనరులుగా కాకుండా జీవనదాతలుగా, తల్లులుగా పూజించే గొప్ప నాగరికత మనది. ఈ నేపథ్యంలో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. 2026 సంవత్సరంలో పవిత్ర యమునా నది పుష్కరాలు జూన్ 2 నుండి జూన్ 13 వరకు వైభవంగా జరగనున్నాయి. జూన్ రెండవ తేదీ ఉదయం ప్రారంభమయ్యే ఈ పుష్కరాలు జూన్ 13తో ముగుస్తాయి.

**పుష్కరాల వెనుక ఉన్న పురాణ గాథ** బృహత్ సంహిత, స్కాంద పురాణాల ప్రకారం... పుష్కరుడు అనే జలాది దేవత బ్రహ్మదేవుని గురించి ఘోర తపస్సు చేశాడు. బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమనగా, "నేను ఎల్లప్పుడూ పవిత్రమైన జలముతో నిండి ఉండాలి, నా వల్ల లోకాలకు మేలు జరగాలి" అని పుష్కరుడు కోరాడు. దానికి బ్రహ్మదేవుడు అనుగ్రహిస్తూ... "నువ్వు బృహస్పతి (గురుడు) తో కలిసి ఉండు. బృహస్పతి ఏ రాశిలో ప్రవేశిస్తే, ఆ రాశికి సంబంధించిన నదిలో మొదటి 12 రోజులు, ఆ తర్వాత సంవత్సరం అంతా అంతర్వాహినిగా నివసిస్తావు" అని వరమిచ్చాడు. అలా బృహస్పతి గ్రహ సంచారాన్ని బట్టి 12 నదులకు పుష్కరాలు వస్తాయి. ఈ ఏడాది బృహస్పతి కర్కాటక రాశిలో ప్రవేశిస్తుండటం వల్ల యమునా నదికి పుష్కరాలు వచ్చాయి.

**యమునా నది జన్మవృత్తాంతం – విశిష్టత** హైందవ పురాణాల ప్రకారం యమునా నది సూర్యభగవానుని కుమార్తె మరియు యమధర్మరాజు సోదరి. అందుకే ఈమెను 'యమి' లేదా 'సూర్యతనయ' అని కూడా పిలుస్తారు. సూర్యుని భార్య అయిన సంజ్ఞాదేవి ఆయన వేడిని భరించలేక, తన రూపంలో ఉండే 'ఛాయాదేవి'ని సృష్టించి వెళ్ళిపోతుంది. ఆ ఛాయాదేవికి జన్మించిన సంతానమే యమునా దేవి.

కృష్ణుని లీలలు: శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన మధుర, బృందావన ప్రాంతాల గుండానే యమున ప్రవహిస్తుంది. కాళీయుడి విషం నుండి యమునా నదిని కృష్ణుడు రక్షించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పవిత్ర సంగమం: యమునా నది హిమాలయాల్లోని 'యమునోత్రి' వద్ద జన్మించి, ప్రయాగ (అలహాబాద్) వద్ద గంగానదితో కలుస్తుంది. గంగకు ఎడమవైపున పుట్టి, కుడివైపున గంగలో కలిసే ఏకైక నది యమున. యమునోత్రి విశేషం: యమున పుట్టిన చోట ఆమెను నల్లని నిర్మల విగ్రహ రూపంలో పూజిస్తారు. ఇక్కడే 'సూర్యకుండం' అనే వేడినీటి బుగ్గ ఉంది. ఈ కుండంలోని వేడి నీటిలో రొట్టెలు కూడా కాల్చుకోవచ్చు.

**పుష్కర స్నానం ఎందుకు చేయాలి? (శాస్త్రీయ, ఆధ్యాత్మిక కోణాలు)**

1. ఆధ్యాత్మిక ప్రాధాన్యత:

యమునా నది తన సోదరుడైన యముడిని ఆదరంగా ఆహ్వానించి భోజనం పెట్టిందని పురాణ కథ. అందువల్ల పుష్కర సమయంలో యమునా నదిలో స్నానం చేయడం వల్ల అకాల మృత్యు భయం తొలగిపోతుందని, యమలోక బాధలు ఉండవని భక్తుల నమ్మకం. ఇది సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. ఈ సమయంలో పితృదేవతలకు పిండప్రదానాలు చేయడం వల్ల వారికి మోక్షం సిద్ధిస్తుంది.

2. శాస్త్రీయ ప్రయోజనాలు:

ఖగోళ శాస్త్రం ప్రకారం, బృహస్పతి గ్రహం నుండి వెలువడే అయస్కాంత తరంగాలు ఈ సమయంలో నదీ జలాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల నది నీటికి అద్భుతమైన ఔషధ గుణాలు వస్తాయి. అలాగే, యమునా నది ఉన్నత హిమాలయాల్లోని ఎన్నో రకాల మూలికల గుండా ప్రవహించడం వల్ల, ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు తగ్గి, శరీరానికి నూతన శక్తి లభిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. పుష్కర స్నాన విధానం మరియు నియమాలు

పుష్కర స్నానం చేసేటప్పుడు కొన్ని పద్ధతులను, నియమాలను తప్పక పాటించాలి:

పద్ధతి: నదికి వెళ్లే ముందే ఇల్లొద్దే స్నానం చేసి వెళ్ళాలి. నదిలోకి దిగే ముందు గట్టు మీద చిటికెడు మట్టిని తీసుకుని, నదిలో వేస్తూ కింది శ్లోకాన్ని పఠించాలి:

**పిప్పలాదాత్ సముత్పన్నే కృత్యే లోక భయంకరి!**

**మృత్తికాంతే మయాదత్తం ఆహారార్థం ప్రకల్పయా!!** ఆ తర్వాత నదిలోకి దిగి, ఆచమనం చేసి, సంకల్పం చెప్పుకుని నదీ ప్రవాహానికి ఎదురుగా నిలిచి స్నానం చేయాలి. స్నానానంతరం సూర్యునికి, యమునా నదికి, త్రిమూర్తులకు, బృహస్పతికి, పుష్కరిణికి, సప్తఋషులకు మరియు అరుంధతికి అర్ఘ్యం ఇవ్వాలి. ఆపై దక్షిణ దిక్కుగా మునిగి దేవతలకు తర్పణ వదలాలి. గట్టుపైకి వచ్చాక విభూతి, కుంకుమలు ధరించాలి. ముఖ్య గమనిక: నదిలో స్నానం చేసేటప్పుడు సబ్బులు, షాంపూలు వాడరాదు. నగ్నంగా లేదా అర్ధనగ్నంగా స్నానం చేయకూడదు. నదీ జలాలను కలుషితం చేయడం మహాపాపంగా పరిగణించబడుతుంది. దానాలు: శక్తి ఉన్నవారు అన్నదానం, దశదానాలు, పితృతర్పణాలు చేయవచ్చు. ఇవేవీ చేయలేని వారు కేవలం నదిలో దిగి తమను చల్లగా చూడమని ప్రార్థిస్తే సరిపోతుంది.

ముఖ్యమైన పుష్కర ఘాట్లు

యమునా పుష్కరాల సమయంలో స్నానాలు, పూజలు చేయడానికి అత్యంత పవిత్రమైన ప్రదేశాలు:

ప్రయాగ్‌రాజ్ (త్రివేణి సంగమం)

మధుర (విశ్రామ్ ఘాట్)

బృందావనం (కేశీ ఘాట్)

ఆగ్రా ఘాటులు

ప్రయాణ సౌకర్యాలు (యమునోత్రికి చేరుకునే మార్గాలు)

విమాన మార్గం: ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లేదా డెహ్రాడూన్‌లోని జాలీగ్రాంట్ విమానాశ్రయం వరకు విమానంలో వెళ్లి, అక్కడి నుండి రోడ్డు మార్గంలో యమునోత్రి చేరుకోవచ్చు.

రైలు మార్గం: డెహ్రాడూన్ లేదా హరిద్వార్ రైల్వే స్టేషన్ల వరకు రైలు సౌకర్యం కలదు. అక్కడి నుండి బస్సులు లేదా ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణించవచ్చు.

**ముగింపు** శ్రీకృష్ణుడు భాగవతంలోని పదవ స్కందంలో "యథా సర్వేశు భూతేషు భగవాన్ వ్యవస్థితః..." అంటూ ప్రకృతిని, సమాజాన్ని, బతుకునిచ్చే భూమిని, కొండలను, నీటిని దైవంగా చూడాలని ప్రబోధించారు. మహాకవి శ్రీనాథుడు కూడా కాశీఖండంలో నదుల గొప్పతనాన్ని కొనియాడారు. కేవలం ఆచారం కోసమే కాకుండా, ప్రకృతి పట్ల మనకున్న భక్తిని, కృతజ్ఞతను చాటడానికి లభించే ఈ అద్భుతమైన యమునా పుష్కరాల అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలి.

రచన
బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల , కడప జిల్లా



# 29వ వార్డులో పార్క్ లను అభివృద్ధి పరచండి ::సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళం - శ్రీనివాసరావు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగరంలో 52 వార్డులు ప్రస్తుతానికి అందులో భాగంగా 29వ వార్డులో వివేక నగర్ ఉద్యోగ నగర్ పార్క్ లను పరిశీలించి డి.శ్రీనివాసరావు ఈ విధంగా అన్నారు వివేక నగర్ పార్కులో అయితే పిల్లలు ఆడుకోవడానికి వయోవృద్ధులు తిరగడానికి అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉదయము సాయంత్రం పార్కులో మనసు ప్రశాంతంగా ఉండడానికి అలాగే వాకింగ్ చేయడానికి అనుకూలంగా లక్షల ఖర్చు పెట్టి పార్కును ఏర్పాటు చేశారు కానీ ఆ పార్కు మెయింటెనెన్స్ లేక ఆ పార్క్ ఆ సాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి విషపూరితమైన పాములు పిచ్చి మొక్కలు ఆవాసమై ఉండడం వలన అందులో పిల్లలు పోవాలంటే అక్కడి ప్రజలు పార్కులో కాసేపు ప్రశాంతంగా కూర్చోవాలన్నా పోవాలన్న పోలేని పరిస్థితి కారణం ఆ పార్కు క్లీన్ చేయడంలేదు పార్క్ భద్రత కోసం ఎవరు లేరు కనుక మీరు ఈ పార్కును అభివృద్ధి పరచాలని నీటుగా చేసి పిల్లలకు అక్కడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అలాగే ఉద్యోగ నగర్ పార్కుకు ప్రహరీ గోడ కట్టి ఈ పార్కును కూడా అభివృద్ధి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కోరుకుంటుందిఅని73, 74 సచివాలయం వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది వినతి పత్రం ఇచ్చిన వారిలో సి రాముడు ఇబ్రహీం ఏ ఆర్ కె నాయుడు శ్రీనివాస్ రెడ్డి సోమన్న మొదలగు వారు పాల్గొన్నారు



# ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడిగా కాకి ప్రకాశ్ రావు ఏకగ్రీవ ఎన్నిక కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధు సూధన రెడ్డి.




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** 2026-28 సంవత్సరం నకు గాను ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్టా) రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు విజయవాడ లో శనివారం ఉదయం జరిగాయి. ఈ ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి లు , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గా కర్నూలు జిల్లా నుండి కాకి ప్రకాష్ రావు మరోసారి ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం, మరల రాష్ట్ర అధ్యక్షుడు గా ఏకగ్రీవ ఎన్నిక కావడం ఆయన సంఘానికి చేసిన నిస్వార్థ సేవ ముఖ్య కరణం అని కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎం. మధు సూధన రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.గోపాల్ కర్నూలు జిల్లా అప్టా కార్యవర్గం మరియు కర్నూలు జిల్లా ఉపాధ్యాయ లోకం వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నుండి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొనడమైనది. మొదటి కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి చైర్మన్ ను నియమించాలి, ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని ప్రాతినిధ్యం చేయాలని, చేయని పక్షం లో ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలి అని తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ టెట్ పరీక్షలు ఇన్ సర్వీస్ టీచర్లకు తప్పదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భం లో ఇన్ సర్వీస్ టీచర్ల కు వారి సర్వీస్ కాలం నకు సంవత్సరం నకు ఒక మార్క్ కేటాయింపు జరుపుతూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.



# మహానాడు విజయవంతం

## డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** రాముడిగా, కృష్ణుడుగా, వెంకటేశ్వర స్వామి గా ప్రజల మనస్సులో కొలువై ఉన్న మహాపురుషుడు, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలొ మహానాడు జరుపుకోవడం జరుగుతుందని, అయితే ఈ సంవత్సరం ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా, ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గతానికి భిన్నంగా వర్చువల్ విధానంలో 2 రోజుల పాటు మహానాడు నిర్వహించడం జరిగిందని, ఈ మహానాడు కార్యక్రమానికి 20 లక్షల మంది పైగానే తమ తమ క్లస్టర్ల పరిధిలో పాల్గొని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వర రావు యాదవ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడటం జరిగింది.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశంపార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, యువనాయకులు నారా లోకేష్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళా శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంత్రివర్యులు, శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జీలు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు మరియు పార్టీ క్యాడర్ మొత్తం కూడ తమ తమ క్లస్టర్ల పరిధిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ప్రజలను కలుపుకొని పాల్గొని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని, హైబ్రిడ్ పద్దతిలో జరిగిన సమావేశంలో 20 లక్షల పైగానే కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం ఇది చరిత్ర అని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడం, పేద మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేయడం, ప్రతి కుటుంబానికి ఆహారం, వస్త్రం, నివాసం వంటి ప్రాథమిక అవసరాలు అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం పార్టీని ఆవిర్భవింపజేశారని, "ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన విజనరీ నాయకుడిగా, నిత్యశ్రామికుడిగా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన మరియు పెట్టుబడుల ఆకర్షణలో ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృధి పథంలో నడిపిస్తుంటే కుహన రాజకీయ నాయకుడు, సంపద సృష్టించుకోవడం కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు, చిన్నానను గొడ్డలితో చంపిన నాయకుడు, తల్లికి చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా గెంటేసిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షులు యస్.వి.మోహన్ రెడ్డి, మాజి మంత్రి రోజ లకు రాజకీయ గుర్తింపు ఇచ్చిన పార్టీ తెలుగుదేశంపార్టీనని అలాంటిపార్టీ ని విమర్శించే స్థాయి వారిది కాదని అన్నారు.

## శివాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల పరిధిలోని పెద్ద గుమ్మడాపురంలో శివాలయం మొదటి వార్షికోత్సవ వేడుకలను గ్రామస్థుల సహకారంతో శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శివలింగానికి పూలమాలతో అలంకరించి జలాభిషేకము, క్షీరాభిషేకములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, మహామంగళహారతి వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా విగ్నేశ్వరుడికి, కుమారస్వామికి ప్రత్యేక పూజలను పురోహితుడు చక్రపాణిశర్మ నిర్వహించారు. అదేవిధంగా ద్వజస్థంబానికి, నవగ్రహ ప్రత్యేకపూజలు చేశారు. అనతంరం పాములపాడు మండలం జూటూరు గ్రామ సమీపంలోని గురుసిద్ద నాగసాయి బ్రహ్మ విద్య ఆశ్రమం పీఠాధిపతి సద్గురు రామానంద స్వామిని గ్రామస్తులు అందరు కలసి పూలమాల, దుశ్శాలువలతో సన్మానించారు. అనతంరం భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలునిర్వహించారు.

## విద్యార్థులకు సన్మానం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించి 2025-26 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రదానోపాధ్యాయులు వెంకటరమణ, సుబ్బారాయుడుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐమిత్ర కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పులిపాటి గోపాల్ ఐమిత్ర విజన్ సెంటర్స్ 10 వార్సికోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. విద్యార్థులు సాధించిన అద్బుత విజయాలు కుటుంబ సభ్యులకే మండలానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎ.ప్రియాంక, టీ. దీక్షిత, వసంత,, గౌతమి, రమ్య. సనా, విశ్వనాథన్ ఆనంద్, అరవింద్ విద్యార్థులను, తల్లిదండ్రులను దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పసుపుల లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి

**బనగానపల్లె మే 30నందిపత్రిక** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి రూ. 85.20 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు.

రూ.15 లక్షలతో బీసీ కాలనీలో సైడ్ డ్రెయిన్లతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులు,పాత పసుపుల గ్రామంలో రూ.15 లక్షలతో సైడ్ డ్రెయిన్లతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులు రూ.5 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు విస్తరణ పనులు,గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో జల్ జీవన్ మిషన్ (జేజేమ్ ) కింద రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన 60 కె. ఎల్ సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న మంత్రికీ స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## సుబ్బారెడ్డి సేవలు మరులేనివి



**నంద్యాల . మే 30 . (నంది పత్రిక ):** మద్దూరు పిహెచ్సి ఎంపిహెచ్ఈఓగా విధులు నిర్వహిస్తున్న సుబ్బారెడ్డి సేవలు మరులేనివి అని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకులు నారాయణ స్వామి అన్నారు.పాణ్యం మండలం మద్దురు గ్రామం లో ఎంపిహెచ్ఈఓగా విధులు నిర్వహిస్తున్న సుబ్బారెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెళ్లిన కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకులు కంప మల్ల నారాయణ స్వామి మద్దూరు పిహెచ్సి ఎంపిహెచ్ఈఓగా విధులు నిర్వహించి" ప్రజలకు ఎంతో సేవలందించిన సుబ్బారెడ్డి ని సన్మానించి " సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జూన్ 11న జల సమర దీక్ష:: కర్నూల్ ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శ్రీహర్ష




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ జిల్లా జీవనాడి గుండ్రేవుల ప్రాజెక్ట్ సాధనే లక్ష్యంగా జూన్ 11న జల సమర దీక్ష చేపట్టనున్నట్లు కర్నూల్ ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం శ్రీహర్ష తెలిపారు గుండ్రేవుల ప్రాజెక్టు కోసం ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇవ్వడం ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఆయన కూడా ప్రభుత్వాలలో చలనం రాకపోవడంతో గత సంవత్సరం నవంబర్లో నిర్వహించిన జల సమర దీక్షతో పాటు వివిధ రూపాల్లో చేపట్టిన పోరాటాల కారణంగా ప్రభుత్వంలో కొంత చలనం వచ్చిన అసెంబ్లీలో ప్రకటనలు హామీలకే పరిమితమైందని విమర్శించారు అందుకే జూన్ 11 వ తారీకు కర్నూల్ నగరంలో జల సమర దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ - 2026 ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన సదస్సు

### ఓటు విషయంలో మన నిర్లక్ష్యం తగదు

### మాజీ ఎమ్మెల్యే గంగుల నాని






**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) - 2026 బూత్ లెవెల్ అవగాహన సదస్సు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి,విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మైనారిటీ రాష్ట్ర నాయకులు షేక్ బాబూలాల్, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సుధాకర్ రెడ్డి, సిరివెళ్ల సలాం, మహాలక్ష్మి అధినేత రంగేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, ఆరుమండల వైకాపా నాయకులు వైకాపా కార్యకర్తలుపాల్గొన్న ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ఓటు విషయంలో మనం నిర్లక్ష్యంగా ఉండటం వలన జరిగే నష్టం గురించి వివరిస్తూ ఒక్క ఓటు తేడాతో గ్రామస్థాయిలో సర్పంచ్ పదవి దగ్గర నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు చివరకు ప్రధానమంత్రి పదవిని కూడా కోల్పోయిన సందర్భాలులి చాలానే ఉన్నాయని తెలిపారు. ఈ మధ్య జరిగిన రాష్ట్ర ఎన్నికలలో ఆయా రాష్ట్రాలలో సర్ వలన కోల్పోయిన ఓట్లు లక్షలలో తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు . అందరితో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా ఎంతో అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన ఓటు కాపాడుకోవడమే కాకుండా మన వారి ఓట్లు కూడా కాపాడుకోవలసిన బాధ్యత మనమీద వుందని తెలిపారు . అంతకుముందు సర్ గురించి వీడియో ప్రదర్శనలో తీసుకోవలసిన బాధ్యతలు తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు వైయస్ఆర్సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## నిరుపేదవాడికి సీఎం సహాయ నిధి ఒక వరం

### 15వ విడత సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన టీడీపీ ఇన్చార్జ్

**మంత్రాలయం , మే 30,నంది న్యూస్ ;-** పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరమని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ని తెదేపా కార్యాలయంలో 15వ విడత మంజూరైన 80 సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలానికి 29 మంది లబ్ధిదారులకు రూ. 10,92,581 రూపాయలు కౌతాళం మండలానికి 18 మంది లబ్ధిదారులకు గాను రూ. 8,85,207 రూపాయలుపెద్ద కడుబూరు మండలానికి 15 మంది లబ్ధిదారులకు గాను రూ. 5,62,950 రూపాయలు .మంత్రాలయం మండలానికి 18 మంది లబ్ధిదారులకు గాను రూ. 11,20,515 రూపాయలులబ్ధి చేకూర్చడం జరిగింది,మొత్తం 80 మంది లబ్ధిదారులకు గాను రూ. 36,61,253 లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు నాయుడు కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఆరోగ్య విషయంలో కూడా ప్రతి పేదవాడు గురించి ఆలోచిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మంత్రాలయంలో విషాదం..

### ఈత సరదాకు వెళ్లి తుంగభద్ర నదిలో ఐదుగురు గల్లంతు..

### ఒకరు సురక్షితం..

### ఒక్కరి మృతదేహం లభ్యం -- మిగిలిన వారి కోసం గాలింపు

### సత్యనారాయణ వత్రం పూజకు వచ్చి మృత్యు వాడిలోకి









**మంత్రాలయం , మే 30, (నంది ):** తుంగభద్ర నదిలో స్నానానికి వెళ్ళి ఐదుగురు గల్లంతైన విషాద ఘటన నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు , కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ప్రకారం మంత్రాలయం లోని పాత ఊరిలో ఉన్న కలప్పచారి ఇంట్లో ఆదివారం సత్యనారాయణ వత్రం పూజ కార్యక్రమానికి పాల్గోనేందుకు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన శ్రీనివాసచార్ జయ ధనుష్ , కర్నూలు కు చెందిన సతీష్ చంద్ర , యువన్ చంద్ర వారి సతీమణి , ఉరవకొండ చెందిన సంధ్య , మంత్రాలయానికి చెందిన రాఘవేంద్ర , కుటుంబ సభ్యులతో మంత్రాలయం కు వచ్చారు .సాయంత్రం తుంగభద్ర నదిలో రాఘవేంద్ర , సంధ్య , యువన్ చంద్ర , సతీష్ చంద్ర లు సరదాగా ఈత కోసం వెళ్ళి యువన్ చంద్ర అనే బాలుడు(5) నీటి ప్రవాహా వేగానికి కొట్టుకొని పోగా రాఘవేంద్ర ,(25) సంధ్య ,(21) ధను(22) ,సతీష్ (36) రక్షించేందుకు వెళ్ళి గల్లంతు ఆయ్యారు. అయితే అందులో ఆదోనికి చెందిన అపర్ణ అనే మహిళ సురక్షితంగా బయట పడింది. విషయం తెలుసుకున్న సిఐ దస్తగిరిబాబు , ఎస్ఐ లు మల్లికార్జున , ఎర్రన్న మాధవరం ఎస్ఐ విజయకుమార్ , ఆగ్నిమాపక ఎస్ఐ రామాంజినేయులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది , మంత్రాలయం పోలీసులు , స్థానిక గంగపుత్రులు తో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ధనుష్ (22) మృతదేహం లభ్యం అయింది. చీకటి పడడంతో మిగిలిన వారి కోసం ఉదయం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీమఠం మేనేజర్** తుంగభద్ర నదిలో ఐదుగురు గల్లంతయ్యారని సమాచారం తెలుసుకున్న రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని మంత్రాలయం సిఐ దస్తగిరిబాబు ని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం గల్లంతైన వారి కుటుంబాలకు ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదం పై విచారణ వ్యక్తం చేశారు.

**సంఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ భార్గవి..** విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి తుంగభద్ర నది దగ్గర సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గల్లంతైన ఐదుగురు వివరాలను అడిగి తెలుసుకున్నారు.





# జిల్లాలో కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### కాలుష్య ప్రభావంతో వేలాదిమంది రోగాల బారిన పడుతున్నారు

### పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మన భవిష్యత్తు కూడా

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






**భీమవరం బ్యూరో చీఫ్ మే 30నంది పత్రిక** జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్య నియంత్రణపై అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్‌లో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె జిల్లాలో ఆక్వా కల్చర్ నీటి విడుదల, దాని వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యంపై పడుతున్న ప్రభావాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఆక్వా చెరువుల నుండి విడుదలయ్యే వ్యర్థ జలాలను డ్రైన్లు, కాలువలు, సహజ నీటి వనరులలోకి వదిలివేయకుండా నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎవరైనా కాలుష్యానికి కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని రొయ్యల ఫీలింగ్ షెడ్లు, ఆక్వా యూనిట్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి, వ్యర్థ జలాలను శుద్ధి చేసి విడుదల చేస్తున్నారా లేదా నేరుగా వదులుతున్నారా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. త్రాగునీటి వనరులలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్వా వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కాలుష్య ప్రభావంతో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్న కలెక్టర్, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చెరువులు పట్టుబడి అనంతరం నీటిని ఎక్కడ విడుదల చేస్తున్నారో గుర్తించి, ఆ నీటి నాణ్యతను ప్రయోగశాల పరీక్షలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జూన్ 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన గోడపత్రికను, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.రామచంద్రమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.రమేష్, అనలిస్ట్ సిహెచ్.తేజస్విని, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణన2027 ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియ మరో వారం రోజులు పొడిగింపు

### జనగణన ప్రక్రియలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి నమోదు కావాలి

### ప్రత్యేక డ్రైవ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 30నంది పత్రిక** జిల్లాలో జరుగుతున్న జనాభా గణన2027 ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియలో ఒక్క కుటుంబం కూడా మిగలకుండా, ప్రతి వ్యక్తి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియ గడువు మే 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం ఈ ప్రక్రియను మరో 7 రోజుల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జనాభా నమోదు ప్రక్రియలో ఉన్న లోపాలను పూర్తిగా సరిదిద్దడం, నమోదు కాని కుటుంబాలు మరియు వ్యక్తులను గుర్తించడం, వలస కార్మికులు మరియు పట్టణ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని కూడా పూర్తిస్థాయిలో నమోదు చేయడం లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, 2011 జనాభా గణాంకాలతో పోలిస్తే తక్కువ నమోదు జరిగిన గ్రామాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని వార్డులు, అర్బన్ అవుట్‌గ్రోత్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల వారీగా హౌస్‌హోల్డ్ లైన్‌లిస్ట్ సిద్ధం చేసి, ప్రతి కుటుంబం, కుటుంబ సభ్యుల నమోదు స్థితిని గుర్తించి వివరాలను నమోదు చేయాలని సూచించారు. జనగణనలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లు, చార్జ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇండ్ల జాబితా మరియు జనాభా నమోదు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం, లోపాలు, నమోదు కాని కుటుంబాలు గుర్తించిన పక్షంలో జనగణన చట్టం1948లోని సెక్షన్11 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2011 జనాభా లెక్కలతో పోలిస్తే 100 మందికి పైగా తేడా ఉన్న గ్రామాల సమూహాలకు ప్రత్యేక అధికారులను నియమించి, వచ్చే 7 రోజుల పాటు ఆ గ్రామాల్లో ప్రత్యక్షంగా పర్యవేక్షణ నిర్వహించి నూరు శాతం నమోదు జరిగేలా చూడాలని ఆదేశించారు. తాత్కాలికంగా ఇంట్లో లేని కుటుంబ సభ్యుల వివరాలను కుటుంబ సభ్యులు లేదా పొరుగువారి సమాచారం ఆధారంగా నమోదు చేయవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని అపార్ట్మెంట్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, పరిశ్రమలు, నిర్మాణ ప్రదేశాలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, వసతి గృహాలు, ఇతర సంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అర్బన్ అవుట్‌గ్రోత్ ప్రాంతాల జనాభా నమోదు ప్రక్రియను పట్టణ స్థానిక సంస్థలు సమగ్రంగా సమీక్షించాలని ఆదేశించారు. జనాభా గణన దేశ భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల ప్రణాళికలకు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి వంద శాతం నమోదు లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆఖరి తేదీ లోపు ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా జనాభా గణనలో నమోదు చేయించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**కేసముద్రం, మే 30(నంది పత్రిక):** సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో శనివారం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సిఐటియు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30న ఆవిర్భావం నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కార్మికులు, ప్రజలు, రైతులు, సబ్బండ వర్గాల కోసం నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉందన్నారు. దేశాన్ని పాలించే నాయకులు కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం చెప్పినా కేంద్రం, రాష్ట్రంలో పాలించే నాయకులు పెడచెవిన పెడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడులను రద్దు చేసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. రాబోయే కాలంలో కార్మికుల వేతనాల పెంపుకై, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు జాటోతు మంగీలాల్, కార్యదర్శి టేకుల శ్రీనివాస్, చుంచు కొమురయ్య, కొమ్ము భాస్కర్, కొంగర కవిత, మోరపాక సత్తమ్మ, దుర్గం మరియమ్మ, తేళ్ల సంజీవ, జాటోత్ వీరన్న, తోట శ్రీను, తేళ్ల సుజాత, మోరపాక యాకమ్మ, లింగాడపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు "దండు శ్రీనివాస్"కు ఆహ్వానం.






**కేసముద్రం, మే 30(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన వర్ధమాన కవి దండు శ్రీనివాస్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో జూన్ 6, 7వ తేదీలలో జరగబోయే ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు ఆహ్వానం వచ్చిందని శనివారం దండు శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కవి దండు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజమండ్రిలో జరిగే ప్రపంచ వేదికలో వివిధ దేశాల నుండి కవులు, సాహిత్య విశ్లేషకులు, తెలుగు సాహిత్యం అవపోసన పట్టిన దిగ్గజ కవులు, గజల్ కళాకారులూ, ప్రతినిధులు పాల్గొంటారని, అలాంటి వేదికపై తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతటి గొప్ప సువర్ణ అవకాశం కల్పించిన శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా సాధికారతకు సమిష్టిగా కృషి చేయాలి:ఎంపిడిఓ క్రాంతి.



**కేసముద్రం, మే 30(నంది పత్రిక):** బాల్య వివాహాల నిర్మూలన జిల్లాగా తీర్చిదిద్దుతామనీ, ప్రభుత్వం మహిళల భద్రత కోసమే జెండర్ రిసోర్స్ కేంద్రం ప్రారంభించిందని, ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి అన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. శనివారం కేసముద్రం సాధికారత మండల సమాఖ్య కార్యాలయంలో జెండర్ రీసెర్చ్ సెంటర్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం, జెండర్ రిసెర్చ్ సెంటర్ ను ఎంపీడీవో క్రాంతి ఏపీఎం కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళల భద్రత, హింస నిర్మూలనకు సమాజం కలిసి పనిచేయాలని సూచించారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, జోగిని వ్యవస్థలను నిర్మూలించేందుకు చేపట్టిన జెండర్ రీసెర్చ్ సెంటర్ ఉపయోగంగా ఉంటుందన్నారు. మహిళలు అసమానతకు గురికాకుండా ఉండాలని సూచించారు. మహిళలకు న్యాయం చేసేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అంతరించిపోతున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి రిసోర్స్ కేంద్రం ప్రారంభించడం మంచి శుభ పరిణామం అన్నారు. జెండర్ కేంద్రంలో పనిచేసే జెండర్ కమిటీ మెంబర్స్ ఓపికతో నిష్పక్షపాతంగా మహిళలకు న్యాయం చేయాలని సూచించారు. ఆడపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహాలు చేయడం, బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలపై హింసను ఎదుర్కోవడం, కులమత బేధాలను నిర్మూలించడం, ప్రభుత్వ లక్ష్యమన్నారు. సామాజిక ఎజెండాలో భాగంగా గృహహింస నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం, మధ్యపాన నియంత్రణ, మానవ అక్రమ రవాణా నివారణ, మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 21 ఏళ్లు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి ఉల్లాస్ కార్యక్రమంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వాలంటీర్స్, అభ్యాసకులను సిబ్బందిని సన్మానించారు.




## ప్రభుత్వ ఉద్యోగి ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కోర్సులు పూర్తిచేసి వృత్తి నైపుణ్యాన్ని పెంపొంది

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 30 నంది పత్రిక** ఐగాట్ పోర్టల్ నందు కోర్సులు పూర్తిచేసి మొదటి స్థానంలో ఉన్న వారికి పి జి ఆర్ ఎస్ సమావేశంలో ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం వశిష్ఠ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఉద్యోగులు పూర్తి చేసిన కోర్సుల ప్రగతిని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులతో శాఖల వారీగా, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కోర్సులు పూర్తి చేసి తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. 010 పద్దు కింద జీతాలు పొందుతున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో నమోదు చేసుకుని, శాఖాపరమైన కోర్సులను పూర్తి చేయాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కనీసం 48 కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. డీడీవోలు తమ పరిధిలోని ఉద్యోగులతో కోర్సులు పూర్తి చేయించేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నాటికి ప్రతి శాఖ గణనీయమైన ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. ఐగాట్ కోర్సుల అధ్యయనంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ ప్రగతిలో ముందంజలో ఉందని ప్రశంసించారు. ప్రతివారం నిర్వహించే సమావేశంలో టాప్ 3 శాఖలను ఎంపిక చేసి ప్రశంసించడం జరుగుతుందని అన్నారు. కోర్స్ కంప్లీట్ లో ప్రగతి చూపినవారికి ప్రశంసించటం జరుగుతుందన్నారు. సర్వే అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఏఎన్ఎంలు, అగ్రికల్చర్, సెరికల్చర్ సిబ్బంది కోర్సులు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హీట్ వేవ్స్ కు సంబంధించిన కోర్సులను పూర్తిచేస్తే వైద్య రంగానికి సంబంధించి మంచి అవగాహన వస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మాట్లాడుతూ తమ పరిధిలోని విద్యార్థులు బ్రెయిలీ లిపి ద్వారా కోర్సులను అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ కె.శివపార్వతి, డిపిఒ వై.దోసిరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవ్

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ మే 30నంది పత్రిక** జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం (పీసీపీఎన్‌డీటీ చట్టం) అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించే గర్భిణీలు, కుటుంబ సభ్యులు కూడా చట్టపరంగా శిక్షార్హులేనని హెచ్చరించారు. సమాజంలో బాలికల సంఖ్య తగ్గిపోకుండా, ఆడ శిశువుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై తరచూ తనిఖీలు నిర్వహించి, రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం అమలులో ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజల్లో ఈ చట్టంపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రధాన కూడళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన బోర్డులు ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బాలికల పట్ల గౌరవ భావన పెంపొందించేలా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలపై నిర్వహిస్తున్న తనిఖీల వివరాలను సమీక్షిస్తూ, 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకు భీమవరం డివిజన్ పరిధిలో 27, నరసాపురం డివిజన్ పరిధిలో 30 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా 2026 ఏప్రిల్, మే నెలల్లో నరసాపురం డివిజన్ పరిధిలో 9 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ చర్యల ద్వారా అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను నియంత్రించడంలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త స్కానింగ్ సెంటర్ ఏర్పాటు కోసం ఆచంట-కోడేరు రోడ్డులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దరఖాస్తు చేసుకోగా, ఈరోజు జరిగిన సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని 9 స్కానింగ్ సెంటర్లు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోగా వాటిని కూడా కమిటీ ఆమోదించినట్లు చెప్పారు. అదనంగా మూడు స్కానింగ్ సెంటర్లు మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకోగా వాటికీ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, కమిటీ సభ్యులు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం.ఎస్.వి.ఎస్. బద్రిరాజు, సీఐ పి.మురళీకృష్ణ, డాక్టర్ ఐ.లక్ష్మి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సేవలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

సమాజ సేవలో విశేష కృషి చేస్తూ ముందంజలో కొనసాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీకి మరో అరుదైన గౌరవం దక్కింది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన "మెల్విన్ జోన్స్ మెడల్"ను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు ఘనంగా ప్రదానం చేశారు. సుల్తానాబాద్‌లోని ఫోటో ఫామ్ రిసార్ట్‌లో జిల్లా గవర్నర్ లయన్ సింహరాజ కోదండరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన లయన్స్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ ఘట్టమనేని బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ, కంటి ఆపరేషన్లు, నేత్రదాన అవగాహన కార్యక్రమాలు, నేత్రాల సేకరణ తదితర సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పిఎస్టి, డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, టీవీ సురేష్ బాబు, బుద్దార్థి బుచ్చయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్‌లో సేవా కార్యక్రమాలతో పాటు నూతన సభ్యుల నమోదు ద్వారా సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ మెల్విన్ జోన్స్ మెడల్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ తమ క్లబ్ సేవలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఘట్టమనేని బాబురావు, జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, జిల్లా నాయకత్వానికి క్లబ్ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం క్లబ్‌లోని ప్రతి సభ్యుని సేవా తపనకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు.

# పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి**
**కానుకగా ఇందిరమ్మ ఇళ్లు**
**తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం**
**ఏడాదిలోగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక**
**బంజారాహిల్స్‌లో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన**

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.



శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా లను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వాని పై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్.నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ – గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బార్లు, నాటు సారా బట్టిలపై కొనసాగుతున్న దాడులు



ఎస్టిఎఫ్ టీములతో పాటు ఎక్సైజ్ టీంలు నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహిస్తూ, బార్స్ బార్ల లో ఉన్న లోపాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్ టి ఎఫ్ సి టీం రెండు బార్లు, ఎస్టిఎఫ్ బి టీం 3 బార్లు, ఎస్టిఎఫ్ ఏ టీం రెండు బార్లు పై దాడులు నిర్వహించి బార్లలో ఉన్నటువంటి లోపాలపై నివేదికలను ఉన్నత అధికారులకు అప్పగించారు. నాగర్ కర్నూల్ లో 600 కేజీల బెల్లం 50 కేజీల ఆలంతో పాటు మరో కేసులో 24 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. మహబూబాబాద్ లో 10 లీటర్ల నాటు సారాను, కొత్తగూడెంలో 12 లీ. నాటు సారతో పాటు బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. నల్లగొండ ఎస్ పరిధిలో 29 లిక్కర్ బాటిల్ లను వివిధ సైజుల్లో ఉన్నటువంటి మొత్తం లిక్కర్ బాటిల్లను అక్రమంగా అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు. ఎస్ టి ఎఫ్ బీ టీం ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి కోణార్క్ ఎక్స్ప్రెస్ లో తనిఖీలు నిర్వహించి నాలుగు కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నిందితుడు ఎవరనే విషయంపై ఆరా తీస్తున్నారు.



# జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో ఫిట్ ఇండియాసండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం

క్రీడలు, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఆధ్వర్యంలో జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో 'ఫిట్ ఇండియాసండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శాట్స్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ శుక్రవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. గవర్నర్ ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సైక్లింగ్ ర్యాలీ ఏర్పాట్లపై ఎల్‌బీ స్టేడియంలోని శాట్స్ కార్యాలయంలో వివిధ సైక్లింగ్ సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను ఖరారు చేశారు.'ఫిట్‌నెస్ కి డోస్‌ఆధా గంటా రోజ్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రజల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, చురుకైన జీవన విధానంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గచ్చిబౌలి స్టేడియం ప్రధాన ద్వారం నుంచి ప్రారంభమయ్యే సైక్లింగ్ ర్యాలీ ఐఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, పిస్తా హౌస్ జంక్షన్, బిట్స్, కేబుల్ బ్రిడ్జ్, మాదాపూర్, భారతీయ విద్యాభవన్ సెంటర్ రోడ్, బయోడైవర్సిటీ రోడ్ మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది సైక్లిస్టులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పాల్గొనే వారందరికీ తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తరఫున పతకాలను, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సోనిబాలా దేవి మాట్లాడుతూ సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడంతో పాటు పర్యావరణ హిత రవాణా విధానమని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంలో, సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడంలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా సామాజిక అనుబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు నమోదు, ఇతర వివరాల కోసం గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కె.మధును 9000033100 నంబర్‌లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.



# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





:- మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం రాధా మోహన్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ ప్రదర్శనలో పుష్పాంజలి, మహా గణపతిమ్, కాళీ కౌతం, శ్రీ రామ చంద్ర కృపాలు, ఆనంద తాండవం, శ్రీ చాముండేశ్వరి కృతి, గరుడధ్వని తిల్లాన, మంగళం అంశాలను అవంతిక, జాహ్నవి, చైత్ర, యతీశాయి, రమ్య, మనస్వి, శ్రేష్ఠ, దీక్షిత, సహస్ర, రిషిత, సమీక్ష మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సనాతన ధర్మం, చరిత్ర ఒకటేనా?

బండి నారాయణస్వామి వంటి రచయితలు సనాతన ధర్మాన్ని ఒక భౌతిక 'చరిత్ర'గా కుదించి ('మతాలన్నీ సనాతనం వైపే!' 2452026) చూసే ప్రయత్నం చేస్తున్నారు. తాత్త్వికంగా చరిత్ర అనేది స్థల కాల బద్ధమైనది. కానీ 'సనాతనం' అంటేనే స్థల కాలాలకు అతీతమైన అనంత సత్యం. బుద్ధుడి కాలం నుంచి ఆధునిక తాత్త్వికుల వరకు ఎవరూ సనాతన ధర్మాన్ని భౌతిక చరిత్రతో లంకె పెట్టలేదు. నేటి 'చరిత్ర' అనే భావన ఐరోపా వలసవాద దృక్పథం నుంచి దిగుమతి అయినది.ఏసుక్రీస్తును చారిత్రక పురుషుడిగా రెండు వేల ఏళ్ల క్రితం నాటి పాలస్తీనాకు పరిమితం చేయడం సాధ్యం. కానీ, మన పురాణపురుషుడైన శ్రీరాముడి స్థల కాలాలను ఇటువంటి కొలమానాలతో నిరూపించడం అసాధ్యం. పాశ్చాత్య చారిత్రక కాలం అనేది ఒక బాణంలా సరళరేఖలో ముందుకు సాగుతుంది. భారతీయ భావనలో కాలం చక్రాకృతిలో భ్రమిస్తుంది. కాలం అనంతం కావడం వల్ల, పురాణాల ప్రకారం రాముడు ఒక్కసారే అవతరించడు. ఆ దివ్యలీల విశ్వ కాలచక్రంలో నిరంతరం పునరావృతమవుతూనే ఉంటుంది.అబ్రహామిక్ మతాలలా సనాతన ధర్మానికి ఏకైక పుణ్యస్థలం, ఒకే గ్రంథం, అంతిమ ప్రవక్త గానీ లేరు. సనాతన ధర్మం ఏ ఇతర జీవన విధానాన్ని నేలమట్టం చేయాలని చూడదు, బానిసగా మార్చుకోదు. దీనికి వెలుపల 'ఇతరములు' (ఒష్ట్రవ హ్రోష్ట్రవతీం) అని విడిగా గుర్తించడమే తాత్త్వికంగా కుదరదునారాయణస్వామి ఒకవైపు వర్ణ ధర్మాన్ని తిరస్కరిస్తారు. మరొకవైపు జాతి, డీఎన్ఏ, రక్తం వంటి పదాల్ని రేసిస్ట్ పదాల్ని వాడతారు. కుల వివక్ష కన్నా రేసిజం గొప్పదా? కుల నిర్మూలనవాదులు అని చెప్పుకున్న వారిలో సాధారణంగా కనబడే ముస్లిం వ్యతిరేకత ఈయనలోనూ కనపడుతుంది. పాకిస్తాన్‌కు వచ్చిన ప్రమాదం అరబ్బులనో, టర్కీనో ఆశ్రయించటం వల్ల కాదు ముస్లిం జాతీయవాదం వల్ల వచ్చింది. అలాగే భారతదేశానికి వస్తున్న ప్రమాదం కూడా హిందూత్వ జాతీయవాదం వల్లనే. ఆ హిందూ మతం పూర్తిగా కొత్తది అదొక ప్రచ్ఛన్న క్రైస్తవం. అది సనాతన ధర్మం కాదు.అరబ్బులు పోర్చుగీసుల దాడులతోనే ఇస్లాం, క్రైస్తవాలు భారతదేశంలోకి ప్రవేశించాయి అనే వాదన పూర్తిగా హిందూత్వ ఫాసిజానికి దగ్గరగా ఉంది. మొట్టమొదట కేరళలో ఇస్లాం అరబ్బులతో వ్యాపార సంబంధాల వల్ల ప్రవక్త జీవించి ఉన్న ఏడవ శతాబ్దంలోనే ప్రవేశించింది. యుద్ధం ద్వారా కాదు. భారతదేశంలోకి క్రైస్తవ మతం క్రీస్తు శకం 1వ శతాబ్దంలోనే ప్రవేశించింది. ఏసుక్రీస్తు పన్నెండు మంది ముఖ్య శిష్యులలో ఒకరైన సెయింట్ థామస్ ద్వారా ఈ మతం భారత గడ్డ పైకి వచ్చింది.

అప్పటికి యూరప్‌లోకి క్రైస్తవం వెళ్ళనే లేదు. ప్రతిదాన్ని ఘర్షణాత్మకంగా చూడడం హిందూత్వ ఫాసిజంలో భాగంబ్రిటిష్ కాలానికి చెందిన శృంగేరి శారదా పీఠాధిపతులు జగద్గురు శ్రీ చంద్రశేఖర భారతీ స్వామి వారి ప్రకారం సనాతన ధర్మం రెండు విధాలు: ఒకటి 'సామాన్యం', రెండు 'విశేషం'. సామాన్య దృక్పథంలో చూస్తే క్రైస్తవం, ఇస్లాం కూడా సనాతన ధర్మ స్వరూపాలే; వాటి ఆచారాలు, గ్రంథాలు వాటి విశేష గుణాలు మాత్రమే. అందుకే, వైదిక ధర్మంలోకి ఘర్ వాపసీ కోరుకొన్న ఒక క్రైస్తవుడిని స్వామి నిరాకరిస్తూ, భగవదిచ్ఛ ప్రకారమే ఆ మతంలో జన్మించావు కాబట్టి, అందులోనే సచ్ఛీలుడిగా జీవించమని ప్రబోధించారు. దీన్ని విస్మరించి, హిందూమతం అన్నిటికన్నా ప్రాచీనమైనది, మిగిలినవి కురుచ మతాలు అని చరిత్ర ఆధారంగా నిరూపించాలనుకోవడం ప్రచ్ఛన్న క్రైస్తవమే. 'స్వదేశీవిదేశీ మతాలు' అనే పదాలు వాడటంలోనే అసలు సనాతనతత్వం మిస్ అయింది. మతాల స్థల కాలాలు, కొత్త పాతలు వెతకడం సనాతనం కాదు. అలాగే ఒక మతం కన్నా మరొక మతం గొప్పది తక్కువది అనే భావాన్ని రామకృష్ణ పరమహంస తిరస్కరించారు. అన్నీ ఒకే సత్యం యొక్క బహుళ వ్యక్తీకరణలు అనే ఆయన భావించారు. అసలు 'మతం', 'హిందూ' అనే కాన్సెప్ట్‌లే బ్రిటిష్ కాలంలో వచ్చిన ఆధునిక భావనలు. అవి సనాతనాలు కావునారాయణస్వామి చారిత్రక ప్రమాణం ప్రకారం చూసినా, హిందూ మతం ప్రాచీనం అని కానీ, పూర్తి స్వదేశీ అని కానీ గొప్పలు చెప్పడం కుదరదు. అందరూ వలస వచ్చినవారే. స్వామి నేటి హిందూవాదుల చరిత్రను ప్రమాణంగా తీసుకొంటున్నారు అనుకుంటా.

అలాగే భారతీయ ఇస్లాం, క్రైస్తవాలు స్థానిక లక్షణాలు సంతరించుకున్నాయి. ఉదాహరణ దర్గా సంస్కృతి. సూఫీయిజం, షిరిడి సాయిబాబా పూజా విధానం, అలాగే వేంకటేశ్వర స్వామిబీబీ నాంచారి కథ... ఒక ఉమ్మడి సంస్కృతిని మనకి పరిచయం చేస్తాయి. సూఫీయిజం భారతీయ సర్వాంతర్యామి దృక్పథానికి అద్వైతానికి చాలా దగ్గర. వీటిగురించి స్వామి అసలు మాట్లాడరు.

ఈ చారిత్రక ఏకీకరణ దృక్పథం సావర్కర్ ప్రతిపాదించిన రాజకీయ హిందుత్వ సిద్ధాంతానికి సమీపంగా ఉంటుంది. అందుకే ఆ కాలంలోనే సనాతన ధర్మ సంరక్షకులైన స్వామి కరపాత్రి... సావర్కర్ రాజకీయాన్ని, సావిత్రీదేవి (మాక్సిమిలియాని పోర్టాస్) వంటి వారు హిట్లర్‌ను విష్ణుమూర్తి అవతారంగా పోల్చడాన్ని సనాతన బాహ్యమైనవిగా తిరస్కరించారు.

సావర్కర్ చెప్పిన భారత్‌ను పుణ్యభూమిగా చేసుకున్నవాళ్లే స్వదేశీయులు అనే సిద్ధాంతాన్ని, ఇది విదేశాలలో పౌరులైన హిందువులకు కూడా ముప్పు అని కరపాత్రి తిరస్కరించారు. అందుకే విదేశాలలో భారతీయులు ఎదుర్కొంటున్న మత వివక్షని ఇప్పుడు మనం చూస్తున్నాం. సావర్కర్ సైతం తన 'హిందుత్వ'

గ్రంథంలో సనాతన ధర్మం వేరని, తాను ప్రతిపాదిస్తున్న రాజకీయ హిందుత్వ వేరని స్పష్టం చేశారు. సనాతన ధర్మం బహుళత్వాన్ని అంగీకరిస్తుంది; కానీ హిందుత్వ జాతీయ ఏకీకరణను కోరుకుంటుంది.

# రామాలయం ఐదోవ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



:- అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ లోని రామాలయం ఐదోవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి మహోత్సవ ఉత్సవాలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ రాంచందర్, వైస్ చైర్మన్ కె.నరసింహులు, ట్రెజరర్ సిద్దయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కాస్మెటిక్స్ ను ఇలా పట్టేయొచ్చు!

మారుతున్న జీవనశైలిలో చర్మ సౌందర్యానికి చాలామంది ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే, మార్కెట్లో అమ్ముడవుతున్న అన్ని స్కిన్‌కేర్ ఉత్పత్తులు అసలైనవి కావు. నకిలీ కాస్మెటిక్ ఉత్పత్తులను వాడటం వల్ల చర్మంపై దద్దుర్లు, మొటిమలు నుంచి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ల వరకు అనేక సమస్యలు తలెత్తుతాయి. కొన్ని సాధారణ జాగ్రత్తలతో ఇంట్లోనే నకిలీ ఉత్పత్తులను తేలికగా గుర్తించవచ్చు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com